


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 208

బుధవారం | 21 మే 2025 | విజయవాడ

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ నవమి రా.10.38, శతభిషం మ.2.51 వర్జ్యం రా.8.58 నుంచి 10.30 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.30 నుంచి 12.21 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 872 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 261 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 2.76 శాతం పతనమైన మారుతి షేర్లు

## పీవోకేలోని పాక్ సైనిక స్థావరాలు ధ్వంసం




6 లో

- దాయాదికి ఆపరేషన్ సిందూర్‌తో భారీ నష్టం

ఆపరేషన్ సిందూర్తో భారత్ సత్తా ఏంటో పాకిస్థాన్తో పాటు యావత్ ప్రపంచానికి తెలిసొచ్చింది. అత్యంత కచ్చితత్వంతో భారత సైన్యం చేసిన దాడుల్లో పాకిస్థాన్కు భారీగా నష్టం వాటిల్లింది.

## మంచి ఆరోగ్యం కోసం
# యోగా

- ఆరోగ్యకర ప్రపంచం కోసం 3 సూత్రాలు
- ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం
- వన్ వరల్డ్ ఫర్ హెల్త్'తో ఎన్నో ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు భారత్ సహకారం
- 'ఒక భూమి కోసం ఒక ఆరోగ్యం కోసం యోగా' థీమ్‌తో యోగా డే
- అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో పాల్గొనాలని ప్రపంచ దేశాలకు పిలుపు
- గ్లోబల్ సౌత్ దేశాలతో సాంకేతికతలను పంచుకోవడానికి సిద్ధం
- ప్రపంచ ఆరోగ్య సభలో వర్చువల్‌గా ప్రధాని మోడీ ప్రసంగం



6 లో

'వన్ వరల్డ్ ఫర్ హెల్త్' అనే ఉమ్మడి భావనతో ఎన్నో ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు భారత్ సహకారాన్ని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఆరోగ్యకరమైన ప్రపంచ సాధన కోసం మూడు సూత్రాలను పాటించాలని ప్రపంచ దేశాలకు ఆయన పిలుపునిచ్చారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి
# మంత్రులతో కమిటీ

- లిక్కర్ కుంభకోణంపై ఎవరూ మాట్లాడవద్దు
- ఐదు కంపెనీల ద్వారా రూ.9,246 కోట్లు పెట్టుబడులు
- విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం


రైతుల సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామని, వారి పరిస్థి తులు, పరిష్కార మార్గాలను తెలుసుకునేందుకు మంత్రులతో కూడిన సబ్ కమిటీని ఏర్పాటు చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో రైతు సమస్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. అదే విధంగా లిక్కర్ కుంభకోణంపై పార్టీ నాయకులు ఎవరూ ఎక్కడా మాట్లాడ వద్దని ఆదేశాలు జారీ చేసింది. పలు అంశాలపై జరిగిన సమావేశం వివరాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబం ధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, రాష్ట్ర ఆహార పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సంయుక్తంగా మీడియాకు వివరించారు.



2 లో

# ఆసియా దేశాల్లో మళ్లీ కరోనా ?

- హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి
- మరోమారు విజృంభించే అవకాశం ఉన్నట్టు పలు నివేదికల వెల్లడి
- ముంబైలో కలకలం రేపుతున్న ఇద్దరు మహిళల మృతి
- కరోనా కారణంగానే మరణించారంటూ ప్రచారం
- తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని కోరిన అధికారులు




యావత్ ప్రపంచాన్ని కకావికలం చేసిన కరోనా మహమ్మారి .. కొన్ని దేశాల్లో మళ్లీ ప్రభావం చూపిస్తోంది. ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్లాండ్తో పాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది.

వివరాలు-6లో

## గోల్డెన్ టెంపుల్లో
# ఆయుధాలకు అనుమతి

- పాక్ క్షిపణులను గుర్తించడానికి వీలుగా స్వర్ణదేవాలయం లైట్లు నిలిపివేత
- లెఫ్టినెంట్ జనరల్ సుమర్ ఇవాన్ ప్రకటన



వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తీరంలో కొత్త వ్యక్తుల కదలికలపై
# నిఘా ఉంచాలి

- స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడంలో వ్యవస్థలోని కొందరు ప్రాత్ర ఉంది
- సరిహద్దుల్లో సైనికుల అప్రమత్తత కంటే మిన్నగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి
- దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదుల సున్నిత లక్ష్యాల్లో ఉన్నాయి
- గన్నవరం విమానాశ్రయంలో జాతీయ మీడియాతో పవన్ కళ్యాణ్

సరిహద్దుల్లో సైనికులు ఎంత భద్రంగా దేశాన్ని రక్షిస్తున్నారో, దేశం లోపల అంతర్గత భద్రతలో పోలీసు శాఖ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండటం కీలకమ్మి అన్నారు ఎపి ఉప్ ముఖ్మమంత్రి ప్వ్ క్ల్యాణ్ అన్నారు. . దీనిపైనే రాష్ట్ర పోలీసులను, పరిపాలన సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తూ సంబంధిత అధికారుల్కు లేఖలు రాశానని తెలిపారు.



2 లో

# మహానాడు కమిటీల ఏర్పాటు

### 19 కమిటీల నియామకం

కడప వేదికగా ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు మహానాడు నిర్వహించాలని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. కడపలో ఈ ఏడాది మహానాడు నిర్వాహణకు 19 కమిటీలను ఏర్పాటు చేశారు.




3 లో

## తెలుగు విశ్వవిద్యాలయ పునరుద్ధరణపై
# ఆమోదంపై మంత్రి హర్షం



2 లో

రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వ విద్యాలయ పునరుద్ధరణకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు.

## లిక్కర్ నిందితులకు
# మళ్లీ రిమాండ్




3 లో

- కేసు పురోగతి లేదని న్యాయవాదుల వినతి
- కుటుంబ సభ్యులతో మాట్లాడే అవకాశం

ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏడుగురు నిందితులకు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. ఈకేసులో నిందితులకు నేటితో రిమాండ్ ముగిసింది. దీంతో ఈరోజు ఉదయం కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణక్య,పైలా దిలీప్, బాలాజీ గోవిందప్ప, కృష్ణ మోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డిలను ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు హాజరుపర్చారు.

## అంతా ఇంతే!



ఎన్నికలప్పుడు మనం కూడా సినిమా చూపిద్దాం

## వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్‌గా
# నారా లోకేష్

- మహానాడు వేదికగా పలు మార్పులు
- సీనియర్లకు స్థాన చలనం
- సీఎంకు రాష్ట్ర, జాతీయ స్థాయి పాలనా అంశాల పర్యవేక్షణ
- పార్టీలో అంతర్గత చర్చలు

మరో వారం రోజుల్లో టీడీపీ మహానాడు కడపలో జరగనున్నది. ఈ కార్యక్రమాన్ని వేదికగా తీసుకుని పార్టీ ఏ నిర్ణయాలు తీసుకుంటుంది అనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. మరీ ముఖ్యంగా మంత్రి లోకేష్ అనుచరులు, అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తమ నేతకు ఎటువంటి పదోన్నతి లభించనున్నది అనే అంశంపై తర్జన భర్జనలు పడుతున్నారు. కొందరైతై పార్టీ పరంగా పదోన్నతి లభిస్తుందని చెబుతుంటే మరి కొందరు మంత్రి నుంచి ఉప ముఖ్యమంత్రి పదోన్నతి లభిస్తుందని చెబుతున్నారు. లోకేష్ తోపాటు పార్టీలో మిగిలిన నాయకులకు ఎటువంటి ప్రయోజనాలు కలగనున్నాయి అనే అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



2 లో

## రేషన్ పంపిణీపై సర్కార్
# కీలక నిర్ణయం

- ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ విధానం రద్దు
- జూన్ 1 నుంచి చౌక దుకాణాల ద్వారానే రేషన్ సరఫరా
- 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు మాత్రం ఇంటికే సరుకులు



2 లో

ఏపీలో రేషన్ పంపిణీ విషయంలో తలెత్తుతున్న ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. గత వైసీపీ సర్కార్ రేషన్ ను నేరుగా ఇంటికే అందించేందుకు వీలుగా ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేసింది. వీటిని కూటమి సర్కార్ రాగానే దాదాపుగా పక్కనబెట్టేసింది.

## వర్షాల నేపథ్యంలో
# ప్రభుత్వం అప్రమత్తం

- విపత్తు నిర్వహణ శాఖ 247 సంసిద్ధతతో ఉండాలని ఆదేశం
- ప్రాణ నష్టం జరగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో ముందుకెళ్లాలి
- పిడుగులు, వరదలపై ప్రజలు, రైతులను ముందస్తుగా అలెర్ట్ చేయాలి
- ఐఎండీ భారీ వర్షాల హెచ్చరికలతో అధికార యంత్రాంగానికి హోంమంత్రి ఆదేశాలు



2 లో

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా ఏపీ వ్యాప్తంగా కురవనున్న భారీ వర్షాలపై కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది.

# తెలుగు విశ్వవిద్యాలయ పునరుద్ధరణకు కేబినెట్ ఆమోదంపై మంత్రి హర్షం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వ విద్యాలయ పునరుద్ధరణకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఏపీకి తరలించే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలపడం తద్వారా కళలకు కాణా చి, సాంస్కృతిక రాజధానిగా పేరొందిన రాజమహేంద్రవరానికి పునఃవైభవం వస్తుందని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం చట్టం – 1985లోని సెక్షన్ 3(2) ప్రకారం ఏపీలోని రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసేందుకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలపడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు భాషా సాహిత్యం, సంస్కృతుల ఉన్నత స్థాయి పరిశోధన కేంద్రంగా తెలుగు విశ్వవిద్యాలయం పనిచేస్తుందని తెలిపారు. అన్ని భాషలను గౌరవిస్తూనే మాతృభాషకు అగ్రతాంబూలం ఇవ్వాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తెలుగు భాష మరియు సాహిత్యం ఆధారంగా కళా సంస్కృతి, సంగీతం, రంగస్థల నాటకాలు, చిత్ర లేఖనం తదితర వాటిలో అధునాతన అధ్యయానికి, పరిశోధనలు సులభతరం చేయడానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. భవిష్యత్ లో జరిగే శాస్త్రీయ పరిణామాలను దృష్టిలో ఉంచు కొని ప్రతి రంగంలోనూ ప్రాచీన తెలుగు పరిశోధనలకు అవకాశం కల్పించబడుతుందన్నారు. అంతేగాక తెలుగు భాషా సాహిత్యాలు, కళలు, సంస్కృతి, శాస్త్రాలు సంపూర్ణంగా, సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ప్రజల తరపున సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ లకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజల సంస్కృతి, వారసత్వానికి వారధిగా నిలుస్తూ పవిత్ర గోదావరి చెంతన ఉన్న రాజమహేంద్రవరంలో తెలుగు వైభవంగా వెలుగొందుతుందన్నారు.

# రైతు సమస్యల పరిష్కారానికి మంత్రుల కమిటీ

**● లిక్కర్ కుంభకోణంపై ఎవరూ మాట్లాడవద్దు ● ఐదు కంపెనీల ద్వారా రూ.9,246 కోట్లు పెట్టుబడులు**

**● విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైతుల సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామని, వారి పరిస్థితులు, పరిష్కార మార్గాలను తెలుసుకునేందుకు మంత్రులతో కూడిన సబ్ కమిటీని ఏర్పాటు చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ–క్యాబినెట్ సమావేశంలో రైతు సమస్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. అదే విధంగా లిక్కర్ కుంభకోణంపై పార్టీ నాయకులు ఎవరూ ఎక్కడా మాట్లాడవద్దని ఆదేశాలు జారీ చేసింది. పలు అంశాలపై జరిగిన సమావేశం వివరాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబం ధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర ఆహార పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సంయుక్తంగా మీడియాకు వివరించారు.

**రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి మాట్లాడుతూ**

1. పరిశ్రమలు వాణిజ్య శాఖ: రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు మీటింగ్లో /. డెక్కన్ ఫైన్ కెమికల్స్, /. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, /. ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, /. బ్లూ జెట్ హెల్త్కేర్ లిమిటెడ్, మరియు /. జూపిటర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్టుబడి ప్రతిపాదనలకు సంబంధించి సిఫారసులపై కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇంధన, రోడ్లు, పారిశ్రామిక నీరు మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం అవసరమైన భూములను కేటాయించడం ద్వారా ఆంధ్రప్రదేశ్లో ప్రాజెక్టుల స్థాపనను వేగవంతం చేసేందుకు ఈ ఆమోదం దోహదపడుతుంది. అలాగే ఈ విధి విధానాల ద్వారా ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీలు పొందేందుకు దోహదపడుతుంది. ఈ ఐదు కంపెనీల ద్వారా రాష్ట్రంలో రూ.9,246 కోట్లు పెట్టుబడులకు అవకాశం కలగడమే కాకుండా దాదావు 7,766 మందికి ఉద్యోగ అవకాశలు కలుగనున్నాయి. /. డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వ్యవసాయ రసాయనాలు, ఫైన్ ప్రత్యేక రసాయనాల తయారీలో రూ. 1,560 కోట్ల పెట్టుబడితో 1,800 ఉద్యోగాలు, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రక్షణ వ్యవస్థల ఏకీకరణ సముదాయంలో రూ. 1,400 కోట్ల పెట్టుబడితో 800 ఉద్యోగాలు, ఎనర్జీ విద్యుత్ వాహనాల తయారీ కేంద్రంలో రూ. 1,286 కోట్ల పెట్టుబడితో 1,200 ఉద్యోగాలు, బ్లూ జెట్ హెల్త్కేర్ లిమిటెడ్ /మధ్యవర్తుల తయారీలో రూ. 2,300 కోట్ల పెట్టుబడితో 1,750 ఉద్యోగాలు మరియు జూపిటర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సోలార్ సెల్ మరియు మాడ్యూల్ తయారీలో రూ. 2,700 కోట్ల పెట్టుబడితో 2,216 ఉద్యోగాలు కల్పిస్తాయి.

**2. పరిశ్రమలు వాణిజ్య శాఖ:**

రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు () తే.15.05.2025 దీన నిర్వహించిన సమవేశంలో పెట్టుబడి ప్రతిపాదనలకు సంబంధించి ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీలను /. మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్ మరియు /. టైర్స్ ప్రైవేట్ లిమిటెడ్కు ఇచ్చేందుకు తీసుకున్న నిర్ణయాలకు సంబంధి చిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి ఆమోదం తెల్పింది. ఈ ప్రతిపాదనల వలన సంబందిత పాలసీలకు అనుగుణంగా ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీలను వీరు పొందే వీలు కలుగుతుంది. ఈ రెండు కంపెనీల ద్వారా రాష్ట్రంలో రూ.2,261 కోట్లు పెట్టుబడులకు అవకాశం కలగడమే కాకు ండా దాదావు 2,125 మందికి ఉద్యోగ అవకాశలు కలుగనున్నాయి. మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్ సమగ్ర టెక్స్టైల్ ప్రాజెక్టు రూ.482 కోట్ల పెట్టుబడితో 1,525 ఉద్యోగాలు మరియు టైర్స్ ప్రైవేట్ లిమిటెడ్ టైర్ల తయారీలో రూ.1,779 కోట్ల పెట్టుబడితో 600 ఉద్యోగాలు కల్పిస్తాయి.

**3. పరిశ్రమలు వాణిజ్య శాఖ**

రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు () తే.15.05.2025 దీన నిర్వహించిన సమవేశంలో పెట్టుబడి ప్రతిపాదనలకు సంబంధించి ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీని /. రామభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ () కు ఇచ్చేందుకు తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి ఆమోదం తెల్పింది. ఈ ప్రతిపాదనల వలన సంబందిత పాలసీలకు అనుగుణంగా ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీలను వీరు పొందే వీలు కలుగుతుంది.

**4. పరిశ్రమలు వాణిజ్య శాఖ**

రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు () తే.15.05.2025 దీన నిర్వహించిన సమవేశంలో / విండ్టెక్ మొబైల్ మరియు అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా ( ఇండియా) పెట్టుబడులకు సంబంధించి ప్రాజెక్టు పనులను వేగవంతంగా ప్రారంభించేందుకు కావలసిన భూముల కేటాయింపు మరియు మౌలికవసతులైన ఇంధన, రహదారులు, నీరు, తదతర సౌకర్యాలను పొందే విధంగా చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించింది. ఈ ప్రాజెక్టులు మొత్తం రూ.1,066 కోట్ల పెట్టుబడితో 11,598 ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయి. విండ్టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మొబైల్ ఫోన్ తయారీలో రూ.1,061 కోట్ల పెట్టుబడితో 10,098 ఉద్యోగాలు మరియు కుప్పం పారిశ్రామిక పార్కులో రూ.5 కోట్ల పెట్టుబడితో 1,500 ఉద్యోగాలు కల్పిస్తాయి.

**6. మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ**

భోగాపురం గ్రీన్ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధికై / 500 ఎకరాల భూమిని పునరుద్ధరించాలని చేసిన అభ్యర్థనకు మంత్రుల బృందం అంగీకారం తెలువుతూ చేసిన సిఫారసులకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

**7. యువజన, పర్యాటక సాంస్కృతిక శాఖ**

విశాఖపట్నంలోని బీచ్ రోడ్లో తాజ్ గేట్వే పున:అభివృద్ధి కోసం 5–స్టార్ డీలక్స్ హోటల్ కమ్ సర్వీస్ అపార్ట్మెంట్సా మార్చేందుకు / వరుణ్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నానికి ప్రోత్సాహకాలు అందించడానికి రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు () తీసుకున్న నిర్ణయాలపై రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు రూ.899 కోట్ల పెట్టుబడితో 1,300 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. వరుణ్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నంలో 5–స్టార్ హోటల్ స్పేస్ను నిర్మించనుంది.

**8. యువజన, పర్యాటక సాంస్కృతిక శాఖ**

తిరుపతిలో స్టైల్స్ 3–స్టార్ మరియు నోవోటెల్ 5–స్టార్ క్లస్టర్ హోటల్ అభివృద్ధి కోసం / శ్రవంతి హోటల్స్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారికి ప్రోత్సాహకాలు అందించడానికి రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు () తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు రూ.327 కోట్ల పెట్టుబడితో 570 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. శ్రవంతి హోటల్స్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతిలో 3–స్టార్ 5–స్టార్ హోటల్ క్లస్టర్ను నిర్మించనుంది.

**9. యువజన, పర్యాటక సాంస్కృతిక శాఖ**

తిరుపతిలోని .. పురం వడమలపేట వద్ద 5–స్టార్ రిసార్ట్ అభివృద్ధి కోసం / బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ , ఒడిశా వారికి భూమి కేటాయింపు మరియు ప్రోత్సాహకాలు అందించడానికి రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు () తీసుకున్న నిర్ణయాల ప్రతిపాదనపై రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు రూ.150 కోట్ల పెట్టుబడితో 350 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ తిరుపతిలో 5–స్టార్ రిసార్ట్ను నిర్మించనుంది.

**10. ఇంధన శాఖ**

ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో /. నితిన్ సాయి కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ వారు 20 ్యా కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ను ఏర్పాటు చేసిన అభ్యర్థనపై ఇంధన శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు రూ.150 కోట్ల పెట్టుబడితో 500 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. నితిన్ సాయి కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏలూరులో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పనుంది.

**11. ఇంధన శాఖ**

వైఎస్ఆర్ జిల్లాలోని గంగదేవిపల్లి మరియు నల్లబల్లి ప్రాంతాల్లో 260 మెగావాట్ విండ్ సోలార్ హైబ్రిడ్ పవర్ కెపాసిటీని /. అంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రూప్ కంపెనీలకు బదిలీ చేయడానికి /. ఎకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేసిన అభ్యర్థనపై ఇంధన శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు రూ.3,941 కోట్ల పెట్టుబడితో 260 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. ఎంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కడప జిల్లాలో విండ్–సోలార్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్ట్ను నెలకొల్పనుంది.

## బీచ్ ఫెస్టివల్లో పర్యాటక రంగానికి ప్రాచుర్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బందరు చరిత్ర తిరగ రాసేలా మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహించాలని మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ నిర్ణయించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ 2వ బ్లాక్ లోని మంత్రి కందుల దుర్గేష్ పేషీలో ఈ మేరకు ఇరువురు మంత్రులు భేటీ అయ్యారు. జూన్ 6–8 తేదీల్లో మచిలీపట్నం మంగినపూడి మసూల బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై చర్చించారు. మంగినపూడి బీచ్ అత్యద్భుతమైన పర్యాటక ప్రాంతమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా లక్షలాది సంఖ్యలో తరలివచ్చే సందర్శకులకు తెలిసేలా రాష్ట్ర పర్యాటక రంగానికి తగిన ప్రాచుర్యం కల్పించాలని సూచించారు. అంతేగాక రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించాలని కోరారు. ఇసుక తిన్నెలపై ఉత్సవాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఉత్సవాల్లో ఏర్పాటు చేసే స్వాగత తోరణాలు మొదలుకొని సాంస్కృతిక, కళా వైభవాన్ని స్ఫురించేలా, పర్యాటక ప్రాంతాల గొప్పతనం తెలిసేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. మసుల బీచ్ ఫెస్టివల్ కు తరలివచ్చే లక్షలాది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్సవాల రేఖా చిత్రపటాన్ని పరిశీలించిన మంత్రి దుర్గేష్ ఉత్సవాల్లో ఏర్పాటు చేసే బందోబస్తు, ప్రదర్శనశాలలు, ఫుడ్ కోర్టులు, పార్కింగ్, క్రీడల నిర్వహణ, పారిశుద్ధ్యం, జనసమూహ నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై తనదైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా మసుల ఫెస్టివల్ కు సంబంధించిన ప్రోమో వీడియోలను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిస్తూ ఉత్సవాల్లో భాగంగా పర్యాటకుల వినోదం కోసం జాతీయ క్రీడలైన బీచ్ కబడ్డీ, కయాకింగ్ జల క్రీడలు, హెలీ రైడ్, పారా గ్లైడింగ్, నీటిలో గ్లైడింగ్, స్కూబా డైవింగ్, స్పీడ్ బోట్లు తదితర సాహస క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ సినీ కళకారులు, సంగీత దర్శకులతో సంగీత విభావరి నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా బీచ్ ఫెస్టివల్ విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి కందుల దుర్గేష్ సూచించనట్లుగా పర్యాటక రంగానికి తగిన ప్రాచుర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో రేషన్ పంపిణీ విషయంలో తలెత్తుతున్న ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. గత వైసీపీ సర్కార్ రేషన్ ను నేరుగా ఇంటికే అందించేందుకు వీలుగా ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేసింది. వీటిని కూటమి సర్కార్ రాగానే దాదావుగా పక్కనబెట్టేసింది. ఇప్పుడు వచ్చే నెల నుంచి రేషన్ పంపిణీ విధానంలో కీలక మార్పులు చేస్తూ ఇవాళ నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన రేషన్ డెలివరీ వాహనాల వల్ల రేషన్ పంపిణీ సక్రమంగా జరగడం లేదని, అందుకే తిరిగి చౌక దుకాణాల్లో రేషన్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. జూన్ 1 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రతీ రేషన్ వాహనానికీ నెలకు 27 వేలు చెల్లిస్తున్నామని, అయినా రేషన్ పంపిణీపై లబ్దిదారుల్లో అసంతృప్తి ఉందన్నారు. అందుకే తిరిగి చౌకదుకాణాల్లోనే రేషన్ పంపిణీకి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతంలో 29 వేల రేషన్ షాపుల ద్వారా పంపిణీ జరిగేదని, కానీ వైసీపీ ప్రభుత్వం కేవలం 9 వేల వాహనాలతో రేషన్ పంపిణీ చేసిందన్నారు. దీని వల్ల ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారం కోసం తిరిగి రేషన్ షాపుల్లోనే బియ్యం సహా ఇతర వస్తువులు పంపిణీ చేస్తామన్నారు. మరోవైపు 66 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు మాత్రం ఇళ్ల వద్దనే రేషన్ పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో జూన్ 1 నుంచి చౌక దుకాణాలు 15వ తేదీ వరకూ అందుబాటులో ఉంటాయన్నారు. ఆ సమయంలో రేషన్ ను తీసుకోవాలని లబ్దిదారులకు సూచించారు.


# వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్గా నారా లోకేష్

**● మహానాడు వేదికగా పలు మార్పులు ● సీనియర్లకు స్థాన చలనం ● సీఎంకు రాష్ట్ర, జాతీయ స్థాయి పాలనా అంశాల పర్యవేక్షణ ● పార్టీలో అంతర్గత చర్చలు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మరో వారం రోజుల్లో టీడీపీ మహానాడు కడపలో జరగనున్నది. ఈ కార్యక్రమాన్ని వేదికగా తీసుకుని పార్టీ ఏ నిర్ణయాలు తీసుకుంటుంది అనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. మరీ ముఖ్యంగా మంత్రి లోకేష్ అనుచరులు, అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తమ నేతకు ఎటువంటి పదోన్నతి లభించనున్నది అనే అంశంపై తర్జన భర్జనలు పడుతున్నారు. కొందరైతై పార్టీ పరంగా పదోన్నతి లభిస్తుందని చెబుతుంటే మరి కొందరు మంత్రి నుంచి ఉప ముఖ్యమంత్రి పదోన్నతి లభిస్తుందని చెబుతున్నారు. లోకేష్ తోపాటు పార్టీలో మిగిలిన నాయకులకు ఎటువంటి ప్రయోజనాలు కలగనున్నాయి అనే అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం పాలనా బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని ప్రత్యేక పనులపైనే దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. ప్రధానంగా ఏపీకి రానున్న ప్రాజెక్టులు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులపైనే ఎక్కువగా సమయాన్ని కేటాయిస్తున్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ పథకాల అమలు, వాటిలోని లోటుపాట్లపై అధికారులతో ఎక్కువగా చర్చలు కొనసాగిస్తున్నారు. వయస్సు రీత్యా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రధానంగా సచివాలయానికి ఉదయం 11 గంటల సమయంలో వెళ్లడం, సమావేశాలు, సమీక్షలను సాయంత్రం 6 గంటల్లోపు పూర్తి చేస్తూ సమయానికి ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. వారానికో, పది రోజులకో పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళుతున్నారు. మిగిలిన పనులన్నింటిని మంత్రి లోకేష్ చూసుకుంటున్నారు. అయితే పార్టీకి, నాయకులకు లోకేష్ కు దూరం పెరగకుండా ఉండేందుకు అనువుగా కీలకబాధ్యతలు అప్పించాలని భావిస్తున్నట్టు తెలుస్తుంది. ఒక నలభై సంవత్సరాలకు సంబంధించిన ప్లానింగ్ లో చంద్రబాబు సిద్ధహస్తుడు కావడంతో తెలంగాణాలోనూ పార్టీని గ్రామస్థాయిలో తీసుకువెళ్లాలని భావిస్తున్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాల్లోనూ పార్టీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే భావనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో లోకేష్ కు పార్టీ జాతీయస్థాయి వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా ఉంచాలనే భావనలో ఉన్నట్టు సన్నిహితులు కథనం. రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు విధులు నిర్వహిస్తున్నారు. అటు జాతీయ స్థాయిలో లోకేష్, ఏపీ స్థాయిలో శ్రీనివాస్ ఉంటే పార్టికి సంబంధించిన అన్ని పనులు సవ్యంగా జరిగే అవకశాలు ఉంటాయనే భావన పార్టీలోనూ వినపడుతోంది. ఈ నేపథ్యంలోనే లోకేష్ కు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పదవి ఖాయంగా వస్తుందని అంతా భావిస్తున్నారు. అలాగే పార్టీలో సమూల ప్రక్షాళన దిశగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. కొత్త టీంల రూపకల్పన పైన ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే సీనియర్ల బాధ్యతలు మారనున్నాయి. దీంతో, మహానాడు వేదికగా చేసే నిర్ణయాల పైన పార్టీ – కూటమిలో ఉత్కంఠ పెరుగుతోంది. తాజాగా జరిగిన పొలిట్ బ్యూరో సమావేశం లో లోకేష్ మండల స్థాయి నుంచి ఏ నేత వరుసగా మూడు సార్లు కంటే వరుసగా పదవుల్లో కొనసాగరాదని ప్రతిపాదన చేయగా, ఆమోదం లభించింది. ఇదే ఫార్ములా పార్టీ జాతీయ – రాష్ట్ర కమిటీ ల్లోనూ అమలు చేస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. కీలక పదవి టీడీపీలో ప్రస్తుతం నారా లోకేష్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. తాజాగా లోకేష్ చేసిన ప్రతిపాదన తో ఇప్పుడు లోకేష్ ను ఆ పదవి కంటే మెరుగైన పదవి లేదా మార్పు చేయాల్సి ఉంటుంది. కాగా, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో లోకేష్ కు ప్రమోషన్ మాత్రమే దక్కే అవకాశం ఖాయంగా కనిపిస్తోంది. అందులో భాగంగా వర్కింగ్ ప్రెసిండెట్ పదవి లేదంటే కొత్తగా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వటం ఖాయమని పార్టీ వర్గాల సమాచారం. అదే విధంగా సుదీర్ఘ కాలంగా పార్టీ ఉన్నత పదవుల్లో కొనసాగుతున్న సీనియర్ల కు స్థాన చలనం తప్పేలా లేదు.



## వంశీ, నాని కర్మ అనుభవిస్తున్నారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రులు వల్లభనేని వంశీ, కొడాలి నాని ప్రస్తుతం వారు చేసిన వ్యాఖ్యలకు మూల్యం చెల్లించుకుంటున్నారని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని లిక్కర్ స్కామ్ లేదా ఇతర కేసుల్లో అరెస్ట్ చేస్తే ప్రజల నుంచి సానుభూతి వస్తుందనేది అవాస్తవమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వారిద్దరి విషయంలో తనకు ఎలాంటి సానుభూతి లేదని, దేవుడి స్క్రిప్ట్ ప్రకారం అంతా జరుగుతోందని ఆయన అన్నారు. జగన్ ప్రోత్సాహంతోనే ఆనాడు కొందరు నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారని, అలాంటి సంస్కృతి టీడీపీలో లేదని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరుపొందిన ధనుంజయ రెడ్డిని లిక్కర్ స్కామ్లో అరెస్ట్ చేసిన నేపథ్యంలో, తదుపరి అరెస్ట్ జగన్దేనని ప్రచారం జరుగుతోందని కోటంరెడ్డి ప్రస్తావించారు. ఒకవేళ జగన్ను అరెస్ట్ చేసినా, లేదా పాత అక్రమాస్తుల కేసులో బెయిల్ రద్దయినా ఆయనకు సానుభూతి వస్తుందని తాను అనుకోవడం లేదని తెలిపారు. అత్యంత నిజాయితీపరుడిగా పేరుపొందిన అరవింద్ కేజ్రీవాల్ను మద్యం కుంభకోణం కేసులో జైల్లో పెట్టారు. జైలు నుంచి వచ్చాక ఎన్నికలు జరిగితే ఆమ్ ఆద్మీ పార్టీ అడ్రస్ లేకుండా పోయింది. 2014కు ముందు జగన్ జైల్లో ఉన్నా అధికారం రాలేదు కదా? అని కోటంరెడ్డి గుర్తుచేశారు.

# వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

**● ఐఎండీ భారీ వర్షాల హెచ్చరికలతో అధికార యంత్రాంగానికి హోంమంత్రి ఆదేశాలు ● విపత్తు నిర్వహణ శాఖ 247 సంసిద్ధతో ఉండాలని ఆదేశం ● ప్రాణ నష్టం జరగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో ముందుకెళ్లాలి ● పిడుగులు, వరదలపై ప్రజలు, రైతులను ముందస్తుగా అలెర్ట్ చేయాలి ● విపత్తు నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్తో సచివాలయంలో సమీక్ష నిర్వహించిన హోంమంత్రి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా ఏపీ వ్యాప్తంగా కురవనున్న భారీ వర్షాలపై కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఏలూరు, రేపల్లె, పొన్నూరు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగానికి హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత కీలక ఆదేశాలిచ్చారు.సచివాలయంలోని హోం,విపత్తు శాఖ మంత్రి అనిత కార్యాలయంలో విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్తో ఆమె సమీక్ష నిర్వహించారు. జలమయమైన లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఏ కష్టం రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కర్నూలు జిల్లాలో తుంగభద్ర, వేదావతి నదులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అక్కడి ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైతే ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాబోయే 2 రోజులూ ఉత్తరాంధ్రలో విస్తారంగా వర్షాలు, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విపత్తు, విద్యుత్, రోడ్లు, భవనాల శాఖల జిల్లాల అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. విజయనగరం, విశాఖ, ఉభయగోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాలలోనూ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో విపత్తు నిర్వహణ శాఖ సంసిద్ధంగా ఉండి పిడుగులు, ఉరుములు,వరదలు, ఈదురుగాలుల వంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆయా ప్రాంత ప్రజల మొబైళ్లకు సందేశాలు, ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. గంటకు 50–60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండడంతో ప్రమాదాలకు తావు లేకుండా విద్యుత్ సరఫరా ముందుగానే నిలిపివేయడంపై దృష్టి పెట్టాలన్నారు. మరోవైపు చురుగ్గా కదులుతున్న నైరుతి రుతుపవనాలు అనుకున్న సమయానికంటే ముందుగానే కేరళను తాకే అవకాశం ఉండడంతో విపత్తు నిర్వహణ శాఖ అన్ని విధాల సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విపత్తునిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ పాల్గొన్నారు.

## కొబ్బరి ఉత్పత్తుల పార్క్ దిశగా కోనసీమ జిల్లా యంత్రాంగం ముందడుగు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి ఆధారిత విలువ జోడింపు పరిశ్రమల స్థాపన లక్ష్యంగా జిల్లా యంత్రాంగం వినూత్న ముందడుగు వేసింది. ఈ క్రమంలో జిల్లాలో కోకోనట్ పార్క్ మరియు కామన్ ఫెసిలిటీ సెంటర్ల () స్థాపనకు అవసరమైన స్థలాలు, సాంకేతికత, సరఫరా గొలుసు, మార్కెట్ లింకేజెస్ వంటి అంశాలపై అధ్యయనం చేసేందుకు అధికారుల బృందం ప్రత్యేకంగా ఐదు రోజుల అధ్యయన పర్యటనను ప్రారంభించింది. ఈ బృందాన్ని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి. ప్రసాద్ నేతృత్వం వహిస్తున్నారు. బృందంలో పీడీ–డిఆర్డిఏ జయచంద్రగాంధీ, జిల్లా ఉద్యాణా ధికారి బీవీ రమణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణారెడ్డి, ఎల్డీఎం వర్మ తదితరులు ఉన్నారు.

**మైసూరు పర్యటన సిఎఫ్టిఆర్ఐ నిపుణులతో సాంకేతిక చర్చలు**

మే 19 సోమవారం రోజున మైసూరులోని కేంద్రీయ ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థ ()ని అధికారులు సందర్శించారు. సిఎఫ్టిఆర్ఐ డైరెక్టర్ డా. శ్రీదేవి అన్నపూర్ణ, ఇతర శాస్త్రవేత్తలతో సమావేశమై కొబ్బరి మరియు అరటి వంటి తోట పంటల విలువ జోడింపు ఉత్పత్తులపై పరిశోధనలు, ప్యాకేజింగ్, ఎగుమతులకు అనుకూలమైన ఉత్పత్తుల అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. మే 20 న కేరళలోని కేంద్రీయ తోట పంటల పరిశోధనా సంస్థ, కాసర్గాడ్ను సందర్శించిన జిల్లా బృందం, శాస్త్రవేత్తలతో నూతన వంగడాలు, రోగ నిరోధకత కలిగిన కొబ్బరి రకాలు, కోనసీమ వాతావరణానికి అనుకూల వంగడాలపై సమగ్ర చర్చలు జరిపారు.

**కొచ్చిన్ పర్యటన కొబ్బరి అభివృద్ధి బోర్డు, కాయరు పరిశ్రమల పై అవగాహన**

మే 21న బృందం కొచ్చిన్లోని కొబ్బరి అభివృద్ధి బోర్డు ( కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్), కాయరు బోర్డు మరియు టెక్నికల్ ఇనిస్టిట్యూట్లను సందర్శించనున్నారు. ఈ పర్యటనలో కొబ్బరి ఫైబర్ ప్రాసెసింగ్, కొబ్బరి నీటిని బ్రాండెడ్ ఉత్పత్తిగా తయారు చేయడం, కాయర్ పరిశ్రమలకు అవసరమైన మిషనరీ వివరాలు సేకరించనున్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది : వైఎస్ జగన్

**● మన టైమ్ వస్తుంది... అప్పుడు మనం కొడతాం ● 5 జిల్లాల స్థానిక సంస్థల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధుల సమావేశం**


ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతి కార్యకర్తకు చెబుతున్నా. మీకు ఎవరు అన్యాయం చేసినా, మిమ్మల్ని ఎవరు ఇబ్బంది పెట్టినా, పేరు రాసుకొండి. అది ఏ బుక్ అయినా సరే. రెడ్ బుక్ అని నేను చెప్పను. పేరు మాత్రం రాసుకొండి. ఆ తర్వాత మనం వచ్చాక, ఈరోజు మీకు అన్యాయం చేసిన వారికి సినిమా చూపిస్తాను. ఆ మనిషి రిటైర్ అయినా, దేశం వదిలి పోయినా లాక్కొస్తాం. ఎవ్వరినీ వదిలి పెట్టం. సినిమా ఎలా చూపాలో చూపిస్తాను. ఎవరైనా కొట్టినా కొట్టించుకొండి. ఫరవాలేదు. నీ టైమ్ బాగుంది. కొట్టు అనండి. ఆ తర్వాత మన టైమ్ వస్తుంది. అప్పుడు మనం కొడతాం. ఇవాళ వారు నాటుతున్న విత్తనం రెండింతలు అవుతుందని వైయస్ఆర్సీపీ అధ్యకుడు వైయస్ జగన్ అన్నారు. 5 జిల్లాల స్థానిక సంస్థల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులతో తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ భేటీ అయ్యారు. కోనసీమ జిల్లా రామచంద్రపురం మున్సిపాలిటీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీ, పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)కి చెందిన వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులతో శ్రీ వైయస్ జగన్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, మనం రాక్షస యుగంలో ఉన్నామని, చంద్రబాబు పాలనలో రాజకీయాల నైతికంగా పతనం అయ్యాయని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్మోహన్రెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు పరిపాలనలో యథేచ్ఛగా కేసులు, అరెస్టుల పర్వం కొనసాగుతోందని, అయితే వాటికి భయపడాల్సిన అవసరం లేదని.. అలాంటి వారే ఇప్పుడు రాజకీయాలు చేయగలరని, రాజకీయాల్లో మనుగడ కొనసాగించగలరని ఆయన తెలిపారు. కోనసీమ జిల్లా రామచంద్రపురం మున్సిపాలిటీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీ, పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)కి చెందిన వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులతో శ్రీ వైయస్ జగన్ సమావేశమయ్యారు.

**మీ అందరితో ఈరోజు సమావేశం కావడం ఎంతో సంతోషకరం.**

ఎలాంటి పరిస్థితుల మధ్య మనం ప్రయాణం చేస్తున్నామో నా కంటే మీకే బాగా తెలుసు. మనం రాక్షస యుగంలో ఉన్నాం. కలియుగంలో అంటే చంద్రబాబు యుగంలో రాజకీయాలు చేయాలంటే.. కేసులు వేసినా భయపడొద్దు. జైళ్లకు పంపినా, చంద్రబాబు నిన్ను ఎదుర్కొంటాం అని గట్టిగా అంటేనే, అలా ఉండగలిగినప్పుడే రాజకీయాల్లో ఉండగలం. రాజకీయాలు చేయగలం. అదే ఈ కలియుగంలో మనం నేర్చుకుంటున్న పాఠం. ఆ విధంగా ఈరోజు రాజకీయాలు తయారయ్యాయి.

**నాడు ఏనాడూ గతి తప్పలేదు:**

చంద్రబాబు ఈరోజు చేస్తున్న రాజకీయంలో కనీసం ఒక శాతం కూడా మనం చేయలేదు. ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయలేదు. నాడు స్థానిక ఎన్నికల్లో అన్నీ మనం గెల్చాం. కేవలం రెండు మున్సిపాలిటీల్లో మనం ఓడిపోయాం. తాడిపత్రి మున్సిపాలిటీలో మనకు 16 మంది కౌన్సిలర్లు ఉంటే, టీడీపీకి 18 మంది ఉన్నారు. ఇద్దరిని లాగుదామని, మన ఎమ్మెల్యే అంటే, నేను వద్దన్నాను. ఎమ్మెల్యేను హౌజ్ అరెస్టు చేయించి, ఛైర్మన్ ఎన్నిక నిర్వహించాను. అదీ మనం చేసిన విలువలతో కూడిన రాజకీయం. నాడు జగనన్నకు చెబుతాం అని కార్యక్రమం పేరుతో, ఒక నెంబర్ ఇచ్చాను. దానికి ఎవరు ఫోన్ చేసినా, వెంటనే స్పందించి, సమస్యలు పరిష్కరించాం. అలాగే స్పందన అనే కార్యక్రమం వారం వారం నిర్వహించాం. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాం. కలెక్టర్లు, మండల స్థాయిలో కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా, నేరుగా సీఎంఓ ఫాలోఅప్ చేసేది. అప్పుడు ఎక్కువ సమస్యలు టీడీపీ వారివే పరిష్కారమయ్యాయి.



# అదరహో ... హిందూస్తాన్ ఆయుధాలు!

భారతదేశం ఒక శాంతియుత దేశంగా పేరుగాంచినప్పటికీ, రక్షణ విషయంలో మాత్రం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది. చుట్టుపక్కల ఉన్న శత్రు దేశాల ఉనికి, దాడుల ముప్పు, అంతర్గత ఉగ్రవాద కార్యకలాపాలు మొదలైన వాటి నేపథ్యంలో భారత్ తన రక్షణ వ్యవస్థను ప్రతి సంవత్సరమూ మెరుగుపరుస్తూ వస్తోంది. ఇందులో ముఖ్యంగా మిసైళ్లు అనేవి భారత రక్షణ వ్యవస్థలో కీలక భాగం. భారత ప్రభుత్వం పరిధిలో పనిచేస్తున్న డీఆర్డీఓ ( డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్) దేశీయంగా అభివృద్ధి చేసిన అనేక మిసైళ్లను విజయవంతంగా ప్రయోగించి, ప్రపంచ దేశాల్లో భారత్కి విశిష్ట స్థానాన్ని కల్పించింది.ప్రస్తుత పరిస్థితుల్లో మాత్రం అత్యున్నతమైన ఆయుధ వ్యవస్థతో భారత్ దూసుకుపోతోంది.

భారతదేశపు మిసైల్స్ లో అగ్ని సిరీస్ మిసైళ్లు ప్రధానమైనవి. అగ్ని–I నుంచి అగ్ని–V వరకు ఇప్పటికే ప్రయోగించబడి సేవలో ఉన్నాయి. అగ్ని–I 700 నుండి 900 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదిగా రూపొందించబడింది. ఇది షార్ట్ రేంజ్ బ్యాలిస్టిక్ మిసైల్. అగ్ని–II 2,000 నుండి 3,000 కిలోమీటర్ల పరిధి కలిగి ఉంటుంది. అగ్ని–III దీర్ఘదూర ప్రయోగ సామర్థ్యంతో 5,000 కిలోమీటర్ల దాకా ప్రయాణించగలదు. అదే విధంగా అగ్ని–IV అగ్ని–V మిసైళ్లు అత్యంత అధునాతనంగా అభివృద్ధి చేయబడి, అణు సామర్థ్యం కలిగినవి. అగ్ని–V అయితే అంతర్జాతీయ స్థాయిలో ప్రయోగించగల సామర్థ్యం కలిగి ఉంది. ఇది 5,000 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించి లక్ష్యాన్ని ధ్వంసం చేయగలదు. ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న అగ్ని–VI మరింత అధిక పరిధిని కలిగి ఉండే అవకాశముంది.

పృథ్వీ సిరీస్ మిసైళ్లు కూడా భారత రక్షణ వ్యవస్థలో కీలకంగా ఉన్నాయి. ఇవి ప్రధానంగా భూమిపై ప్రయోగించి, భూమిపైనే ఉన్న లక్ష్యాలను నిర్వీర్యం చేస్తాయి. పృథ్వీ–I, ఆర్మీ కోసం రూపొందించబడింది. ఇది 150 కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తుంది. పృథ్వీ–II, ఎయిర్ ఫోర్స్ వినియోగానికి, 250 నుండి 350 కిలోమీటర్ల పరిధి కలిగి ఉంటుంది. పృథ్వీ–III లేదా ధనుష్ మిసైల్, నౌకా దళం కోసం రూపొందించబడి, సముద్రంపై నుండి ప్రయోగించవచ్చు.

ఇక భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చిన మిసైల్ అంటే బ్రహ్మోస్. ఇది భారత్ మరియు రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన సూపర్సోనిక్ క్రూయిజ్ మిసైల్. బ్రహ్మోస్ శబ్దం కన్నా మూడింతలు వేగంగా ప్రయాణిస్తుంది. ఇది భూమిపై, సముద్రంపై మరియు గగనతలంలో ప్రయోగించవచ్చు. ప్రస్తుతం నావికాదళం, వైమానిక దళం, భూసేనలు దీన్ని విస్తృతంగా ఉపయోగిస్తున్నాయి. బ్రహ్మోస్ను ప్రోగ్రామబుల్ టార్గెట్ ద్వారా నిషానా చేయడం వీలవడం దీని ప్రత్యేకత.అంతేకాదు, భారతదేశం అభివృద్ధి చేసిన అస్త్ర మిసైల్, వైమానిక దళంలో గణనీయమైన స్థానం సంపాదించింది. ఇది ఎయిర్–టు–ఎయిర్ మిసైల్, అంటే ఒక విమానం నుండి మరో విమానాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రయోగించవచ్చు. ఇది హై స్పీడ్ టార్గెట్లను హీట్ సీకింగ్ వ్యవస్థ ద్వారా తక్షణమే గమనించి ధ్వంసం చేయగలదు. ఇది స్వదేశీ టెక్నాలజీతో అభివృద్ధి చేయబడిన ఆకాశమధ్య రణశక్తిని నింపే మిసైల్.

నాగ్ మిసైల్ కూడా ఒక ప్రత్యేకమైన వ్యవస్థ. ఇది యాంటీ–ట్యాంక్ గైడెడ్ మిసైల్. శత్రు ట్యాంకులను నిర్దాక్షిణ్యంగా ఛేదించేందుకు దీన్ని భారత భూసేన కోసం రూపొందించారు. నాగ్ మిసైల్లో ఉన్న 'ఫైర్ అండ్ ఫర్గెట్' సాంకేతికతతో ఇది లక్ష్యాన్ని గుర్తించి వెంటనే దానిపై దాడి చేస్తుంది. ఇది రాత్రి, పగలు అనే తేడా లేకుండా పని చేయగలదు.ఇక శౌర్య మిసైల్ గురించి చెప్పాలంటే, ఇది భూమి నుండి ప్రయోగించే, మధ్యదూర బ్యాలిస్టిక్ మిసైల్. ఇది అణు సామర్థ్యం కలిగి ఉంటుంది. శత్రు రాడార్లను తప్పించుకునేలా శక్తివంతమైన గమన మార్గా న్ని కలిగి ఉంది. ఇది భవిష్యత్తులో భారత శాంతి సమీకరణాల్లో కీలక భూమిక పోషించే అవకాశం ఉంది.ఇక బారక్–8 మిసైల్ వ్యవస్థ, భారత–ఇజ్రాయెల్ సంయుక్త ప్రయత్నంగా అభివృద్ధి చేయబడింది. ఇది సముద్రంపై ప్రయోగించే ఏర్ డిఫెన్స్ మిసైల్. శత్రు డ్రోన్లు, యుద్ధ విమానాలు, క్రూయిజ్ మిసైళ్లు వంటి వాటిని సముద్రంపై ఉండగానే తిప్పికొట్టగల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇది నావికాదళానికి సముద్రంలో అధిక రక్షణను అందిస్తుంది.

ఈ విధంగా, మిసైల్ వ్యవస్థల్లో భారతదేశం గత రెండు దశాబ్దాలలో చేసిన ప్రగతి ఎంతో విశేషమైనది. స్వదేశీ పరిజ్ఞానం, స్వయం సమర్థత, అనేక ప్రయోగాలు, అంతర్జాతీయ సహకారంతో భారతదేశం ఇప్పుడు ఒక శక్తివంతమైన మిసైల్ సమృద్ధ దేశంగా మారింది. ఈ శక్తి మన దేశాన్ని రక్షణపరంగా ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి చేరువ చేస్తోంది.

మిరాజ్ 2000, 1999 కార్గిల్ యుద్ధంలో కీలకపాత్ర పోషించిన విమానంగా చరిత్రలో నిలిచిపోయింది. ఇది ఫ్రాన్స్కు చెందిన డసాల్ట్ సంస్థ తయారు చేసింది. భారత గగనదళం దీనిని శత్రు స్థావరాలపై అచుక్కెరుగని దాడులు చేయడానికి ఉపయోగిస్తోంది. బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్ (2019) లో కూడా ఈ విమానాలు కీలక పాత్ర పోషించాయి.ఇక తెలుగు మాతృదేశం గర్వించదగ్గ విషయం తేజస్ , ఇది స్వదేశీంగా అభివృద్ధి చేయబడిన లైట్ కాంబాట్ ఎయిర్క్రాఫ్ట్ . డీఆర్డీఓ మరియు హెచ్ ఏ ఎల్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ యుద్ధ విమానం భారత్కి ఆత్మనిర్భరత కేంద్రముగా మారింది. ఇది ఆధునిక వాయుదళాల్లో అవసరమైన నిపుణతలన్నింటినీ కలిగి ఉంది. తక్కువ బరువు, అధిక వేగం, అత్యాధునిక రాడార్ వ్యవస్థలు దీని ప్రత్యేకతలు. ఇది మిగతా యుద్ధ విమానాలకు సరిపోలే స్థాయిలో లక్ష్యాలను ధ్వంసం చేయగలదు.

భారత సైన్యం 1.4 మిలియన్ల కంటే ఎక్కువ సైనికులతో భారత భద్రతను భూమి మీద కాపాడుతుంది. గల్వాన్, సియాచిన్, కార్గిల్ లాంటి తీవ్రమైన వాతావరణాల్లోనూ భారత సైన్యం ప్రాణాలను లెక్క చేయకుండా దేశాన్ని రక్షిస్తోంది. భారత భూసేనకు ఆధునిక ఆయుధ వ్యవస్థలు, శక్తివంతమైన ట్యాంకులు, స్మార్ట్ తుపాకులు, రాడార్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ వార్ఫేర్ టెక్నాలజీలు కలిగి ఉండటం దీన్ని మరింత ప్రభావవంతంగా మారుస్తోంది.

పెద్ద ట్యాంకులు, ఆయుధాలు, సైనికులను వేగంగా కదిలించే సామర్థ్యం కలిగిన ట్రక్కులు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, బోర్డర్ రోడ్స్, బ్రిడ్జ్ లేయింగ్ సిస్టమ్స్ వంటి ఎన్నో ఆధునిక వాహనాలు భారత సైన్యంలో ఉన్నాయి.

ఇవన్నీ కలిసి, భారత సైన్యాన్ని ఒక శక్తిమంతమైన భూశక్తిగా నిలబెట్టాయి. శత్రు దేశాలపై భూమి మీద గట్టిగానే ఎదిరించే శక్తి కలిగి ఉంది. ఆత్మనిర్భర భారత్ లక్ష్యాన్ని ముందుంచుకుని భవిష్యత్లో ఎక్కువగా స్వదేశీ ఆయుధాలే సమీకరించే దిశగా భారత ఆర్మీ సాగుతోంది.ఇటువంటి పటిష్టమైన ఆయుధ వ్యవస్థ వల్లే భారత్ శత్రు దేశాల విషయంలో వెనుకంజ వేయకుండా అప్పటికప్పుడు వేగవంతమైన నిర్ణయాలతో ప్రపంచ పటంలో శక్తివంతమైన దేశంగా నిలుస్తోంది.

# విద్యార్థులు ఆరోగ్యమే లక్ష్యంగా 'షుగర్ బోర్డులు'



■ అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల విద్యా బోర్డులు ■ తినే ఆహార పదార్థాల లో చక్కెర వినియోగంపై సూచికలు ■ ఆరోగ్య సమస్యలు, మరియు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాల గురించి అవగాహన ■ పిల్లలలో పెరుగుతున్న టైప్ 2 డయాబెటిస్ కేసులు ■ శారీరక ఆరోగ్యాన్ని ప్రోత్సహించేలా పోషకాహారంపై వర్కుషాపులు

**తేజస్వి**
**హైదరాబాద్**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సి బి ఎస్ ఈ ) ఇటీవల విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి పెట్టి, పాఠశాలల్లో 'షుగర్ బోర్డ్స్' ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ చర్య, పిల్లలలో పెరుగుతున్న టైప్ 2 డయాబెటిస్ కేసులను ఎదుర్కొనేందుకు తీసుకున్నది. 2023లో, జాతీయ బాలహక్కుల రక్షణ సంఘం సిబిఎస్ ఈతో పాటు ఇతర విద్యా బోర్డులకు లిఖితపూర్వకంగా టైప్–1 డయాబెటిస్తో బాధపడుతున్న పిల్లలకు తగిన సంరక్షణ మరియు అవసరమైన సౌకర్యాలు కల్పించడం పాఠశాలల బాధ్యతగా పేర్కొంది. అదేవిధంగా, అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల విద్యా బోర్డులు ఈ తరహా విద్యార్థులకు అవసరమైన మద్దతును అందించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కమిషన్ ఆదేశించింది. ఇది సాధారణ పాఠశాల సమయాల్లోనూ, పరీక్షల సమయంలోనూ వర్తించాలి అని కూడా స్పష్టం చేసింది.

2024 మే 14న తేదీతో, సిబి ఎస్ ఈ అకడెమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రగ్యా ఎం. సింగ్ అన్ని అనుబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిన లేఖలో, విద్యార్థులలో చక్కెర వినియోగాన్ని పర్యవేక్షించి తగ్గించేందుకు 'షుగర్ బోర్డులు' పాఠశాలల్లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆమె హైలైట్ చేశారు.ఈ షుగర్ బోర్డులపై క్రొత్త సమాచారం ప్రదర్శించాలి: ఉదాహరణకు, రోజువారీ సిఫారసు చేసిన చక్కెర పరిమాణం, తరచుగా తీసుకునే ఆహారాల్లో (జంక్ ఫుడ్, తీపి పానీయాలు వంటివి) ఉండే చక్కెర పరిమాణం, అధిక చక్కెర వినియోగానికి సంబంధించి ఆరోగ్య ప్రమాదాలు, ఇంకా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు మొదలైనవి.

"ఈ ప్రణాళిక ద్వారా విద్యార్థులకు శారీరక ఆరోగ్యాన్ని ప్రోత్సహించేటటువంటి పోషకాహారంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఉంది," అని స్పష్టంగా లేఖలో ఉంది. దీనికితోడు, ఈ అంశంపై పాఠశాలల్లో అవగాహన సదస్సులు, వర్క్షాపులు నిర్వహించాలని పాఠశాలల్ని కోరారు.

**షుగర్ బోర్డ్స్ అంటే ఏమిటి?**

షుగర్ బోర్డ్స్ అనేవి పాఠశాలల్లో ఏర్పాటు చేయబడే సమాచారం బోర్డులు. ఇవి విద్యార్థులకు రోజువారీ చక్కెర వినియోగ పరిమితి, సాధారణ ఆహారాల్లో చక్కెర పరిమాణం, అధిక చక్కెర వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, మరియు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాల గురించి అవగాహన కలిగిస్తాయి. ఈ బోర్డులు విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రోత్సహించడంలో సహాయపడతాయి.

**ఎందుకు అవసరం?**

ఇటీవల కాలంలో, పిల్లలలో టైప్ 2 డయాబెటిస్ కేసులు పెరుగుతున్నాయి. పిల్లలు రోజుకు సిఫారసు చేసిన 5% కంటే ఎక్కువగా, సుమారు 13–15% కేలరీలను చక్కెర నుండి పొందుతున్నారు. ఇది వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు, సిబి ఎస్ ఈ ఈ చర్యను తీసుకుంది. పిల్లలలో టైప్ 2 డయాబెటిస్ పెరుగుతున్న ప్రధాన కారణం వారి జీవనశైలి మార్పులు. ఈ వ్యాధి గతంలో పెద్దలలో ఎక్కువగా కనిపించేది, కానీ ఇప్పుడు పిల్లలలో కూడా అధికంగా కనిపిస్తోంది.

**జీవనశైలి మార్పులు**

**1. అధిక చక్కెర వినియోగం**

పిల్లలు రోజుకు సిఫారసు చేసిన 5% కంటే ఎక్కువగా, సుమారు 13–15% కేలరీలను చక్కెర నుండి పొందుతున్నారు. ఇది వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అధిక చక్కెర వినియోగం వల్ల ఇన్సులిన్ నిరోధకత పెరిగి, టైప్ 2 డయాబెటిస్కు దారితీస్తుంది.

**2. శారీరక క్రియల లోపం**

పిల్లలు శారీరక వ్యాయామం చేయకుండా ఎక్కువగా టీవీ, మొబైల్ వంటి గాడ్జెట్లకు పరిమితమవుతున్నారు. ఇది శరీరంలో ఇన్సులిన్ ప్రభావాన్ని తగ్గిస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.

**3. ఊబకాయం**

అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న పిల్లలలో ఇన్సులిన్ నిరోధకత పెరిగే అవకాశం ఎక్కువ. ఇది టైప్ 2 డయాబెటిస్కు ప్రధాన కారణం.

**4. ఆహారపు అలవాట్లు**

పిల్లలు అధిక చక్కెర, కొవ్వు, ఉప్పు కలిగిన ఆహారాలను ఎక్కువగా తీసుకుంటున్నారు. ఇది వారి శరీరంలో ఇన్సులిన్ ప్రభావాన్ని తగ్గిస్తుంది.

**5. మానసిక ఒత్తిడి**

పాఠశాల, పరీక్షల ఒత్తిడి వల్ల పిల్లలు మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నారు. ఇది హార్మోన్ల సంతులనాన్ని ప్రభావితం చేస్తుంది, తద్వారా డయాబెటిస్కు దారితీస్తుంది.

**నివారణ మార్గాలు**

ఆహార నియంత్రణ: పిల్లలకు తక్కువ చక్కెర కలిగిన ఆహారాలు, పండ్లు, కూరగాయలు, మరియు పూర్తి ధాన్యాలు ఇవ్వాలి.

వ్యాయామం: పిల్లలను రోజూ కనీసం 60 నిమిషాలు శారీరక కార్యకలాపాలలో పాల్గొనడానికి ప్రోత్సహించాలి.

ఆరోగ్య అవగాహన: పిల్లలకు డయాబెటిస్, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కలిగించాలి.

పరీక్షలు: పిల్లల రక్తంలో చక్కెర స్థాయిని పర్యవేక్షించడానికి పాఠశాలల్లో రక్త పరీక్షలు నిర్వహించాలి.

**భారతదేశం–మధుమేహం:**

భారతదేశంలో మధుమేహం (డయాబెటిస్) వేగంగా పెరుగుతున్న ఆరోగ్య సమస్యగా మారింది. ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక మధుమేహ రోగులు భారతదేశంలో ఉన్నారు, ఇది దేశ ఆరోగ్య వ్యవస్థపై, ఆర్థిక వ్యవస్థపై, మరియు సమాజంపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీ ఎం ఆర్ ) 2023 నివేదిక ప్రకారం, భారతదేశంలో సుమారు 10.1 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐ డి ఎఫ్ ) 2024 నివేదిక ప్రకారం, భారతదేశంలో 89.8 మిలియన్ల మంది మధుమేహ రోగులు ఉన్నారు, ఇది ప్రపంచంలో అత్యధికం. ప్రస్తుత గణాంకాలను బట్టి, 2045 నాటికి ఈ సంఖ్య 134 మిలియన్లకు చేరే అవకాశం ఉంది.

ఆధు నిక జీవనశైలిలో శారీరక శ్రమ తగ్గడం, అధిక కాలం కూర్చుని ఉండ డం, మరియు వ్యాయామం లోపించడం వల్ల మధుమేహం ప్రమాదం పెరుగుతోంది. ఇది ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తోంది.ప్రాసెస్డ్ ఫుడ్, అధిక చక్కెర, కొవ్వు, ఉప్పు కలిగిన ఆహారాల వినియోగం పెరగడం వల్ల మధుమేహం ప్రమాదం పెరుగుతోంది. పిల్లలు రోజుకు సిఫారసు చేసిన 5% కంటే ఎక్కువగా, సుమారు 13–15% కేలరీలను చక్కెర నుండి పొందుతున్నారు.కుటుంబంలో మధుమేహం చరిత్ర ఉన్నవారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ. దీనికి జన్యు సంబంధిత కారణాలు కూడా కారణమవుతాయి.పాఠశాల, పరీక్షల ఒత్తిడి వల్ల పిల్లలు మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నారు. ఇది హార్మోన్ల సంతులనాన్ని ప్రభావితం చేస్తుంది, తద్వారా డయాబెటిస్కు దారితీస్తుంది.

మధుమేహం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు, చూపు సమస్యలు, మరియు నరాల సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. ఇవి వ్యక్తుల జీవన నాణ్యతను తగ్గిస్తాయి.మధుమేహం చికిత్స ఖర్చులు వ్యక్తులపై, కుటుంబాలపై, మరియు ప్రభుత్వంపై ఆర్థిక భారం కలిగిస్తాయి. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

అంతర్జాతీయ స్థాయిలో షుగర్ బోర్డ్ కార్యక్రమాలు

ప్రపంచవ్యాప్తంగా, విద్యార్థులలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించేందుకు అనేక దేశాలు వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. అయితే, భారతదేశంలో అమలులో ఉన్న "షుగర్ బోర్డ్" వంటి ప్రత్యేకమైన కార్యక్రమాలు ఇతర దేశాల్లో కనిపించలేదు. ఉదాహరణకు:జపాన్: ఆహార విద్యను పాఠ్యాంశంగా కలిగి ఉండి, విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను నేర్పుతుంది.

ఫ్రాన్స్: స్థానికంగా ఉత్పత్తి చేసిన ఆర్గానిక్ ఆహారాన్ని పాఠశాల భోజనాలలో ఉపయోగిస్తుంది.

బ్రెజిల్: పాఠశాల భోజనాల కోసం పోషకాహార నిపుణులను నియమిస్తుంది.

ఈ దేశాలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, భారతదేశంలో అమలులో ఉన్న "షుగర్ బోర్డ్" వంటి ప్రత్యేకమైన అవగాహన కార్యక్రమాలు ఇతర దేశాల్లో కనిపించలేదు.భారతదేశంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు "షుగర్ బోర్డ్" కార్యక్రమం ప్రారంభించబడింది. ఇది విద్యార్థులకు అధిక చక్కెర వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు గురించి అవగాహన కల్పిస్తుంది. ఇలాంటి ప్రత్యేకమైన కార్యక్రమం ఇతర దేశాల్లో లేదు. కాబట్టి, భారతదేశం ఈ విషయంలో ముందడుగు వేసింది."షుగర్ బోర్డ్" కార్యక్రమం భారతదేశంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తీసుకున్న ఒక ముఖ్యమైన చర్య. ఇది ఇతర దేశాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుంది. విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరం.

# ఉగ్రవాదం అమానవీయం, పాశవికం!



■ 21 మే "జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం" ■ అగ్రరాజ్యం నుంచి నిరుపేద దేశాల వరకు అంతటా ఉగ్రవాద దుశ్చర్యలు ■ మానవీయతను మట్టుపెట్టడమే పాశవిక ఉగ్రవాదుల లక్ష్యం ■ తీవ్రవాద ఆలోచనలు పశుత్వానికి నిదర్శనమని తెలిసేదెప్పటికి ■ భారత్లో పాక్ ప్రేరేపిత ఇస్లామిక్ ఉగ్రవాద దుశ్చర్యలు

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

ఇస్లామిక్ ఉగ్రవాదం ప్రపంచాన్ని కుదిపేస్తున్నది. అకారణ చట్టవ్యతిరేక హింసాత్మక, ప్రమాదకర, విధ్వంసక ఘటనలకు పాల్పడి ప్రజల్లో భయాందోళనలా కల్పించాన్ని ఉగ్రవాదం అని పిలుస్తాం. అగ్రరాజ్యం అమెరికా నుంచి నిరుపేద దేశాల వరకు అంతటా ఉగ్రవాద దుశ్చర్యలు జరుగుతూనే ఉన్నాయి. మానవీయతను మట్టుపెట్టడమే పాశవిక ఉగ్రవాదుల లక్ష్యం. ప్రపంచంలో అశాంతి రేపడమే వారి అభిమతం. రక్తపాతం అమానవీయమని, ఉగ్రవాదం పాశవిక చర్య అని, తీవ్రవాద ఆలోచనలు పశుత్వానికి నిదర్శనమని తెలుసుకోవాలి. ఉగ్రవాదమే కనిపించని ప్రపంచంలో స్వేచ్ఛగా శాంతి పావురాలు ఎగిరే రోజులు రావాలని ఆశిద్దాం. ఒకరిని అకారణంగా చంపడం పశుత్వం. మానవుడే మరో మానవుడి ప్రాణాలు తీయడం నీఛమైన చర్య. ఉగ్రవాదం అంటేనే విధ్వంసం, వినాశనం అని ఉగ్ర మూరు లు తెలుసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదుల దాడుల కారణంగా 2023లో 21, 596 మంది, 2022లో 21,957 మంది, 2021లో 23,712 మంది, 2020లో 29,326 మంది, 2019లో 26,273 మంది, 2018లో 32,864 మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరం.

**ఉగ్రవాదం ఓ ప్రపంచ ప్రధాన సమస్య:**

ఉగ్రవాదం ప్రపంచవ్యాప్తం అయ్యిందని గత హింసాత్మక చరిత్ర రుజువు చేస్తున్నది. అన్ని దేశాలు ఉగ్ర కోరల్లో చిక్కి విలవిల్లాడడం చూస్తున్నాం. గత శతాబ్ద కాలంలో జరిగిన పలు ముఖ్య ఉగ్ర దాడుల వివరాలను చూస్తే ఉగ్ర విషకోరలు ఎంత ప్రమాదకరమో అవగతం అవుతుంది. 1920లో న్యూయార్క్ వాల్ స్ట్రీట్ ఉగ్రదాడుల్లో 40 మంది, 1946లో జెరుసాలెం బాంబు దాడుల్లో 91 మంది, 1961లో పార్సియన్ గల్ఫ్లో 238 మంది, 1978లో ఇరాన్ సినిమా రెక్స్ ఫైర్ఫాక్స్ 470 మంది, 1983లో బీరూట్ లెబనాన్లో 307 మంది, 1988లో స్కాట్లాండ్లో 270 మంది, 1992లో అర్జంటీనాలో 242 మంది మరణించడం జరిగింది. 1993లో అమెరికా వరల్డ్ ట్రేడ్ సెంటర్ కూల్చివేతలో ఆరుగురు మరణించగా 1,042 మంది గాయపడడం, 1994లో ర్వండాలో 1,139 మంది, 1997లో అల్జీరియాలో జరిగిన వివిధ దాడుల్లో 1200లకు పైగా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. 1998లో టాంజానియాలో 224 మంది, 1999లో రష్యాలో 307 మంది అమాయకులు ఉగ్రవాదుల దాడుల్లో కన్ను మూశారు. 2001లో ఆంగోలాలో 252 మంది, 2001 సెప్టెంబర్ 11న అమెరికాలో జరిగిన అలై దా దాడుల్లో 2,996 మంది ప్రాణాలు కోల్పోయారు. 2002లో ఇండోనేషియాలో 204 మంది, 2007లో ఇరాక్లో 796 మంది 2014లో ఇరాక్లో 1,700 మంది, 2014లో ఇరాక్లో 953 మంది, 2017లో అఫ్ఘనిస్థాన్ కారు బాంబు దాడుల్లో 150 మంది, 2019లో శ్రీలంకలో 259 మంది, 2020లో ఇథియోపియా 766 మంది, 2022లో నైజీరియాలో 200 మంది, 2023లో పాకిస్థాన్లో 101 మంది, 2023లో ఇజ్రాయిల్లో 1,207 మంది, 2024లో ఇరాన్లో 105 మంది, 2025లో అమెరికాలో 15 మంది, 2025లో భారత్లో 28 మంది అమాయకులు లేదా భద్రతా దళాలు ఇస్లామిక్ ఉగ్రవాదుల చేతుల్లో నిండు ప్రాణాలు కోల్పోయారు. భారతదేశ చరిత్రలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద దాడులు సర్వసాధారణం అయ్యాయి. భారత్లో 2007 నుంచి 2017 వరకు ఇస్లామిక్ తీవ్రవాదులు జరిపిన 12,002 దాడుల్లో 19,866 మంది అమాయకులు లేదా భద్రతా దళాలు మరణించగా, 30,544 మంది గాయపడ్డారు. భారత్లో ఉగ్రవాదులు జరిపిన ముఖ్యమైన దాడుల్లో 1993లో జరిగిన ముంబాయి దాడుల్లో 257 మంది, 2001లో పార్లమెంట్పై దాడిలో ఐదుగురు, 2006లో జరిగిన ముంబాయి రైలు దాడుల్లో 209 మంది, 2008 ముంబాయి బాంబు దాడుల్లో 166 మంది, 2016 కె అండ్ కె ఊరి దాడుల్లో 19 మంది సైనికులు, 2019 పుల్వామా దాడుల ఘటనలో 40 మంది సైనికులు, 22 ఏప్రిల్ 2025 పెహల్గామ్ దాడుల్లో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పెహల్గామ్ దుర్ఘటన తర్వాత భారత్ ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ప్రతి చర్యలో భాగంగా పాకిస్థాన్లోని 09 ఉగ్ర స్థావరాలు నేలమట్టం కావడం, తదనంతర ఆపరేషన్ సింధూర్ 2.0 దాడుల్లో పాక్లోకి ముఖ్య మిలటరీ స్థావరాలను నేలమట్టం చేయడంతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి రావడం, తాత్కాలిక కాల్పుల విరమణకు రావడం మనకు తెలుసు. ఇక నుంచి ఏ చిన్న ఉగ్రదాడులా భారత్లో జరిగినా, దానిని యుద్ధంగా భావిస్తామని భారత్ పేర్కొనడం సముచితంగా ఉన్నది. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించాల్సిందే. ఉగ్రవాదుల్ని నిర్దయగా అంతం చేయాల్సిందే.

**జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం–2025:**

అభివృద్ధికి ప్రతిబంధకంగా నిలుస్తున్న ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ, ఉగ్రవాదుల కదలికలను కట్టడి చేస్తూ, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలతో దౌత్య సంబంధాలను తుంచుకొని కఠిన చర్యలు తీసుకోవలసిందే. భారత 6వ ప్రధాని రాజీవ్ గాంధీని 21 మే 1991న తమిళనాడు, శ్రీపెరంబుదూర్ నగరంలో ఉగ్ర దళాలు బెల్ట్ బాంబులు ధరించి చేసిన బాంబు దాడుల్లో మరణించడం మనకు తెలుసు. ఈ దుర్ఘటనకు గుర్తుగా ప్రతి ఏట 21 మే రోజున దేశవ్యాప్తంగా "జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం" లేదా "నేషనల్ ఆంటీ–టెర్రరిజమ్ డే" పాటించుట ఆనవాయితీగా మారింది. ఉగ్రవాద దుష్ప్రభావాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, యువతకు శాంతియుత సన్మార్గం చూప డం, ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరులకు నివాళులు అర్పించడం, ఉగ్రవాదం పట్ల సదస్సులు/చర్చలు/విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, ప్రపంచ శాంతి/ఐక్యత/మతసామరస్యాలను నెలకొల్పడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. 2025 జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం ఇతివృత్తంగా "ఉగ్రవాదం వద్దు, శాంతి సహజీవనమే ముద్దు" అనే నినాదాన్ని తీసుకోవడం జరిగింది.

నేటి యువత దృష్టిని ఉగ్రవాదం నుంచి దూరం చేయడం, వారిలో దేశభక్తిని రగల్చడం, జాతీయ సమైక్యత ప్రయోజనాలను వివరించడం, ప్రేమ పునాదిగా పౌర సమాజం ముందుకు సాగడం, ఉగ్రదాడుల్లో గాయపడిన వారికి ఆపన్నహస్తం అందించడం, శాంతియుత సహజీవనానికి రాచబాటలు వేయడం ప్రస్తుత కర్తవ్యంగా భావించాలి. ఉగ్రవాదాన్ని మట్టుబెట్టి, మానవీయతను ఆలింగనం చేసుకుందాం. "సే నో టు టెర్రరిజం : సే ఎస్ టు పీస్"

# యోగా లక్ష్యము ఆత్మ పరమాత్మలో కలవటమే !

యోగావలన మనిషికి కొన్ని మహత్తర సిద్ధులు లభిస్తాయట . అవి ఏమిటో చూడండి . ఆసలు ఆత్మను పరమాత్మ లో కలపటమే యోగాయొక్క లక్ష్యము. ఆత్మ కల్పితం– పరమాత్మ ఇంకా కల్పితం. పతంజలి యోగాశాస్త్రములో మొత్తం 194 శ్లోకాలున్నయి . నాలుగుభాగాలుగా విభజించాడు. సమాధియోగం – సాధన యోగం – విభుదియోగం – కైవల్యం ... పతంజలి యోగాశాస్త్రములో మూడవది అయిన.. విభూది పాదం.16 శ్లోకం యోగావలన యోగికి కొన్ని సిద్దులు లభిస్తాయి./ " పరిణామంత్రయసం యమాదతీతా ..నాగతాజ్ఞా నమ్ "/ యోగావలన భూతభవిష్తత్ జ్ఞానము యోగికి కలుగును./ 17 శ్లోకములో యోగావలన పశుపక్షాదుల జ్ఞానం కలుగును./ " కాయరూప సంయమాతతద్రాహ్యా శక్తిస్తమే. చక్షు ప్రకాశాం సంప్ర యోగేస్తార్ధానం "

19 వశ్లోకం ..యోగవలన తనశరీరం పరులకు కనపడకుండా తిరగవచ్చును. ఏదో సినిమాలో కోటశ్రీనివాసరావు తిరిగినట్లు/ 21 శ్లోకంలో ...యొగవలన మరణించిన మాతాపితలతో మాట్లాడవచ్చును . ఎన్నడూచూడని స్వర్గలోకములు , తారామండలములనుచూడవచ్చును ./ 22 , 23 శ్లోకములో ...ఏనుగు సింహము అంతటి బలము వచ్చును / 29 శ్లోకంలో ..కంఠములోపలి.భాగమును సంయమము చేయుటవలన ఆకలి దప్పులు నివారణ జరుగును.( ఇంకేమి.ఇంతకంటే ఎమికావాలి ..)/ 37 శ్లోకంలో ..యోగావలన( శంకరాచార్యుని లాగా) పరకాయప్రవేశం చెయ్యవచ్చును./ 40 శ్లోకంలో ...యోగావలన దివ్యశక్తులు. లభించును . ఇదిశాస్త్రీయమా ...పనికిమాలిన శాస్త్రమా అలోచించండి .

యోగాను ప్రచారంచేసిన శంకరాచార్యుడు 32 ఏళ్లకే చనిపొయాడు. వివేకానందుడు 37 ఏళ్లకు చనిపొయాడు. యోగా అశాస్త్రీయం అని పుస్తకాలు వ్రాసిన డాక్టరు మిత్రా 80 ఏళ్ళు జీవించాడు. రావిపూడి వెంకటాద్రి 102 , రావూరి అర్జునరావు 105 , ఈశ్వరప్రభు 96 , ఇంకొల్లు కొడాలి కమలమ్మ 102 ఏళ్ళు జీవించారు. యోగా ను ఉతికి అరెస్తున్న నాకు ఇపుడు 76 , ఇంకా ఎన్ని జయంతులో...యోగాప్రక్రియలో గాలిపీల్చి వదలే క్రమంలో ఎక్కువసేపు పీల్చినప్పుడు , అంతకుముందు ఉన్న ఆక్సిజన్ తగ్గి కార్బన్ డయాక్సైడ్ పెరిగి , మెదడుకు రకరకాల భ్రమలు వస్తాయి. అవి తనయోగవలన వచ్చాయి అని చెప్పుకుంటారు.

ఇలాఉన్నపుడు పక్షవాతం రావచ్చు , పిచ్చి పట్టవచ్చు , రకరకాల భ్రమలతో చివరికి చనిపో వచ్చు. పతంజలి యోగాలో సూర్యనమస్కారాలు ఉన్నాయి. ఇది మతపరమైన ఆచారం. ఇది శాస్త్రీయం ఎలా ఔతుంది ? యోగా సర్వరోగ నీవారిని కాదు , చావుకు దగ్గరి మార్గం అని పతంజలి చెప్పుకున్నాడు. ఆత్మ పరమాత్మలో కలసిపోవటమే ఆయన లక్ష్యము.

**నార్నెవెంకటసుబ్బయ్య . 9290617819**

# బిజినెస్

## లావాపుర ఎలిమెంట్ ఎస్ ప్రారంభించిన హన్స్‌గ్రోహె

హైదరాబాద్ : బాత్‌రూమ్ మరియు వంటింటి పరిష్కారాలలో ప్రీమియం జర్మన్ బ్రాండ్ హన్స్‌గ్రోహె, తన ఇటీవలి ఆవిష్కరణ - భారత మార్కెట్ కొరకు ఈ-టాయిలెట్స్ లావాపుర ఎలిమెంట్ ఎస్ సిరీస్ ప్రారంభాన్ని అధికారికంగా ప్రకటించింది. ప్రయాసలేని పరిశుభ్రత, డిజైన్-ఆధారిత విలాసము మరియు ఆధునిక-కాలపు సౌకర్యాలను కలయికతో లావాపుర ఎలిమెంట్ ఎస్ , స్మార్ట్ సాంకేతికత, స్థిరమైన డిజైన్ మరియు అంతర్లీనంగా ఉన్న అందము ద్వారా ప్రతిరోజూ బాత్‌రూమ్ అలవాట్లను మార్చాలనే హన్స్‌గ్రోహె నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. "స్మార్ట్ బాత్‌రూమ్స్ ఇకపై కేవలం కోరిక కాదు.ఇవి ఆధునిక ఇళ్లు మరియు హోటళ్లలో ఆవశ్యకమైనవి అవుతున్నాయి. సహజమైన, పరిశుభ్రత-ఉన్న బాత్ రూమ్ పరిష్కారాల వైపుకు భారతీయ వినియోగదారుడి ప్రాధాన్యతలు మారడం స్పష్టంగా కనిపిస్తోంది." అని అభిజిత్ సోనార్, మార్కెటింగ్ హెడ్, ఇండియా మరియు ఎస్ ఏఏఆర్‌సి ప్రాంతము, హన్స్‌గ్రోహె అన్నారు.

"లావాపుర ఎలిమెంట్ ఎస్ సిరీస్ అతి తక్కువ, యూజర్-అనుకూలమైన డిజైన్ తో ఆధునిక పరిశుభ్రత లక్షణాలను కలిపే ఒక జీవనశైలి అప్‌గ్రేడ్ ను అందిస్తుంది. అవగాహన కలిగిన ఇంటి యజమానులకు మరియు భారతదేశ వ్యాప్తంగా ఉన్న హాస్పిటాలిటీకి ఈ ఆవిష్కరణను అందుబాటులోకి తీసుకొని రావడం మాకెంతో సంతోషంగా ఉంది." అన్నారు.




## ఒపీనియన్ ట్రేడింగ్ పై ఏఎస్ సిఐ శ్వేతపత్రం



ముంబై, : అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా "భారతదేశంలో ఒపీనియన్ ట్రేడింగ్ను పరిశీలించడం" అనే శీర్షికతో ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేసింది, ఇది ఒపీనియన్ ట్రేడింగ్ / ప్రిడిక్షన్ మార్కెట్ల యొక్క ఉద్భవిస్తున్న రంగం మరియు ఈ వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగం చుట్టూ నియంత్రణ స్పష్టత అవసరంపై వెలుగునిస్తుంది. నేషనల్ ఇనిషియేటివ్ ఫర్ కన్స్యూమర్ ఇంట్రెస్ట్ ప్రకారం, ఈ ప్లాట్ఫారమ్లు ఏటా 50 మిలియన్లకు పైగా వినియోగదారులను కలిగి ఉన్నాయి మరియు %×చీ=% 50,000 కోట్లకు పైగా లావాదేవీలను కలిగి ఉన్నాయి. క్రీడల నుండి రాజకీయాల వరకు వాస్తవ ప్రపంచ సంఘటనల యొక్క బైనరీ (అవును/కాదు) ఫలితాలపై ద్రవ్య పందెం వేయడానికి ఒపీనియన్ ప్లాట్ఫారమ్లు వినియోగదారులను నిమగ్నం చేస్తాయి.ప్రపంచవ్యాప్తంగా, ఒపీనియన్ ట్రేడింగ్ ఆర్థిక సాధనంగా లేదా జూదం చట్టాల కింద నియంత్రించబడుతుంది. భారతదేశంలో, SEBI ఇప్పటికే ఏప్రిల్ 29, 2025 నాటి ఒక సలహాను జారీ చేసింది, "... ఒపీనియన్ ట్రేడింగ్ సెబీ నియంత్రణ పరిధి లోకి రాదు, ఎందుకంటే వర్తకం చేయబడినది భద్రత కాదు..." అని ప్రజలను హెచ్చరిస్తోంది. అనేక ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు ఉన్నాయి మరియు కోర్టులు కూడా దేశంలో దాని స్థితిని అంచనా వేస్తున్నాయి

ఏఎస్ సిఐ సిఈఓ సెక్రటరీ జనరల్ శ్రీమతి మనీషా కపూర్ మాట్లాడుతూ, "అభిప్రాయ ట్రేడింగ్ ప్లాట్ఫామ్లు తీవ్రమైన ఆందోళనలను లేవనెత్తుతున్నాయి ఎందుకంటే వాటి నిర్మాణం మరియు మెకానిక్స్ కొన్ని సందర్భాల్లో బెట్టింగ్ను పోలి ఉంటాయి మరియు వినియోగదారులను గణనీయమైన ఆర్థిక ప్రమాదానికి గురి చేస్తాయి. ఈ ప్లాట్ఫామ్లతో పాటు వచ్చే ప్రకటనలు తరచుగా ప్రమాదాన్ని పెంచుతాయి, సులభమైన విజయాల గురించి అతిశయోక్తి వాదనలు మరియు విశ్వసనీయత యొక్క తప్పుడు హామీలు ఉంటాయి. వినియోగదారులను హెచ్చరించే ఎటువంటి నిరాకరణలు అందించబడలేదు. ఏఎస్ సిఐ యొక్క వైట్‌పేపర్ ఈ ప్రమాదాలను హైలైట్ చేస్తుంది మరియు సంభావ్య హాని నుండి వినియోగదారులను రక్షించడానికి తగిన చర్యలు తీసుకోవడానికి తక్షణ నియంత్రణ స్పష్టతను కోరుతుంది." అన్నారు.

## లివ్ ప్యూర్ 389% ఈబిఐటిడిఏ వృద్ధి



వినియోగదారుల శ్రేయస్సుకు అంకితమైన భారతదేశ ప్రముఖ, అత్యంత విశ్వసనీయ కస్టమర్-కేంద్రీకృత బ్రాండ్లలో ఒకటైన లివ్ప్యూర్, బలమైన వినియోగదారుల డిమాండ్, విస్తరించిన ఉత్పత్తి శ్రేణులు, లోతైన మార్కెట్ వ్యాప్తి కారణంగా ఉపకరణాలు మరియు సేవా వ్యాపారంలో సంవత్సరానికి 39% బలమైన ఆదాయ వృద్ధిని నివేదించింది. కంపెనీ అసాధారణ పనితీరు ఈబిఐటిడిఏలో 389%గణనీయమైన పెరుగుదలకు దారితీసింది, ఇది విజయవంతమైన వ్యాపార మలుపును సూచిస్తుంది.

లివ్ప్యూర్ పటిష్ఠ పనితీరు ఉత్పత్తి వర్గాలు, అమ్మకాల ఛానెల్లు రెండింటిలోనూ ప్రతిబింబించింది. వాటర్ ప్యూరిఫైయర్ విభాగం 17% వృద్ధి చెందగా, కిచెన్ అప్లయెన్సెస్ 248% అసాధారణ పెరుగుదలను చూసింది.ఎయిర్ కూలర్స్ 100% గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. బ్రాండ్ అన్ని కీలక ఛానెల్లలో బలమైన వృద్ధిని సాధించింది.జనరల్ ట్రేడ్ 55% పెరిగింది, మోడరన్ ట్రేడ్ 66% పెరిగింది.ఇ-కామర్స్ 44% పెరుగుదలను చూసింది. కంపెనీ వినూత్న వాటర్-యాజ్-ఎ-సర్వీస్ ) మోడల్ ఆకట్టుకునే విధంగా49% పెరిగింది.

ఈ మైలురాయి గురించి లివ్ప్యూర్మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ కౌల్ మాట్లాడుతూ "గత సంవత్సరంతో పోలిస్తే 25 ఆర్థి కేడాదిలో ఈబిఐటిడిఏ లో 389% పెరుగుదల మరియు లివ్ప్యూర్ఉపకరణాలు, సేవా వ్యాపారంలో 39% ఆదాయ వృద్ధి కేవలం సంఖ్యలు మాత్రమే కాదుఅవి ఒక లోతైన పరివంనకు చిహ్నాలు.లివ్ప్యూర్లో, మేం చేసే ప్రతి పనిలోనూ ఆవిష్కరణ, నమ్మకం, దీర్ఘకాలిక విలువను కేంద్రంగా ఉంచడం ద్వారా గృహ సంరక్షణ బ్రాండ్ అంటే ఏమిటో మేం పునర్నిర్వచించాం. సంప్రదాయ నమూనాలను మార్చడం,అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలను అంచనా వేయడం, స్థిరమైన వృద్ధిలో పెట్టుబడి పెట్టడం అనే మా సాహసోపేత నిర్ణయాల ఫలితం ఈ మైలురాయి. మేము ముందుకు వెళ్తున్న క్రమంలో,ప్రతి భారతీయ ఇంటిలో ఆరోగ్యాన్ని సులభంగా మరియు తక్కువ ధరకు అందుబాటులోకి తీసుకురావడం అనే ఒక పెద్ద ఆశయంతో నడిపించబడుతున్నాం." అని అన్నారు.

## "అస్లీ మామిడి 2.0"ను ఆవిష్కరించిన యమ్మీ బీ



హైదరాబాద్ : భారతదేశపు మొట్టమొదటి కేఫ్ చైన్ అయిన యమ్మీ బీ, ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న అస్లీ మామిడి 2.0 కలెక్షన్ను ప్రారంభించడం పట్ల గర్వంగా ఉంది. కేవలం ఫ్లేవర్ లేదా ప్రిజర్వేటివ్లతో కాకుండా నిజమైన, ప్రామాణికమైన మామిడి పండ్లతో రూపొందించబడిన ఈ కొత్త ఆఫర్ మామిడి పండ్ల నిజమైన, అసలైన రుచిని హైలైట్ చేస్తుంది, చక్కెర రహిత, గ్లూటెన్ రహిత మరియు ప్రిజర్వేటివ్ రహిత సహజ పదార్థాలతో తాజా, ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తుంది. అస్లీ మామిడి 2.0 కలెక్షన్ అనేది ఆనందం మరియు ఉష్ణమండల రుచి యొక్క వేడుక, ప్రతి కాటులో అసలైన మామిడి పండ్ల ప్రకాశవంతమైన, జ్యూసి నోట్స్ను ప్రదర్శిస్తుంది. మృదువైన, తేమతో కూడిన స్పాంజ్ మరియు వెల్వెట్ మామిడి మూస్ అద్భుతమైన, పుల్-అపార్ట్ అనుభవాన్ని సృష్టించే సిగ్నేచర్ మామిడి పుల్ మీ అప్ కేక్ నుండి, స్వచ్ఛమైన మామిడి ప్యూరీలో ముంచిన మామిడి ట్రెస్ లెచెస్ వరకు, రిఫ్రెషింగ్ ట్రాపికల్ ట్విస్ట్తో, ప్రతి డెజర్ట్ రుచికరమైనది మరియు అపరాధ రహిత ఆనందాన్ని అందిస్తుంది. క్రీమీ కొబ్బరి మూస్తో జత చేసిన గ్లూటెన్-ఫ్రీ వెనిల్లా స్పాంజ్ లేదా ఆహ్లాదకరమైన మినీ-మ్యాంగో పుల్ మీ అప్ పేస్ట్రీతో జత చేసిన మ్యాంగో కొబ్బరి పర్ఫెట్ను ఆస్వాదించండి, "యమ్మీ బీలో, ఆనందం అపరాధ రహితంగా ఉండాలని మేము విశ్వసిస్తున్నాము" అని యమ్మీ బీసిఈఓ మరియు వ్యవస్థాపకుడు సందీప్ జంగాల చెప్పారు. "అస్లీ మ్యాంగో 2.0 తో, మేము అసలైన మామిడి పండ్ల యొక్క సాటిలేని రుచిని జరుపుకునే సేకరణను సృష్టించాము. ఇది అంతా మంచి పదార్థాలను ఆస్వాదించడమే, జాగ్రత్తగా తయారు చేయబడింది మరియు ఎటువంటి సంరక్షణకారులు, శుద్ధి చేసిన పిండి లేదా చక్కెర జోడించకుండా." అస్లీ మ్యాంగో 2.0 లైనప్లోని ప్రతి ఉత్పత్తి ఆరోగ్యకరమైన పదార్థాలతో రూపొందించబడింది, ఇది ఆధునిక డెజర్ట్ ప్రియులకు రుచికరమైన కానీ శ్రద్ధగల ట్రీట్గా మారింది.




# భారీ నష్టాల్లో సూచీలు

## సెన్సెక్స్ 873 పాయింట్లు డౌన్.. 24,700 దిగువకు నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాలు సెంటిమెంట్ను దెబ్బతీశాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి తోడైంది. ఆరంభంలో లాభాల్లో కదలాడిన సూచీలు.. తర్వాత భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 24,700 దిగువకు చేరింది. నిఫ్టీ ఆటో సూచీ 2 శాతానికి పైగా నష్టపోగా.. నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ షేర్లు 1 శాతానికి పైగా నష్టపోయాయి. మిడ్క్యాప్ 100 సూచీ 1.62 శాతం, స్మాల్క్యాప్ సూచీ 0.94 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.50 లక్షలు క్షీణించి రూ.440.23 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,116.17 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,059.42) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 81,153.70 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 872.98 పాయింట్ల నష్టంతో 81,186.44 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 261.55 పాయింట్ల నష్టంతో 24,683.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.63గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఇన్ఫోసిస్, ఐటీసీ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. ఎటర్నల్, మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

**కారణాలు ఇవే..**

అమెరికా ప్రభుత్వ అప్పులపై ఆందోళన నేపథ్యంలో యూఎస్ క్రెడిట్ రేటింగ్ను మూడీస్ డౌన్‌గ్రేడ్ చేసింది. దీంతో అక్కడి 30 ఏళ్ల బాండ్ రాబడులు 2023 నవంబర్ తర్వాత గరిష్ఠ స్థాయి అయిన 5.03 శాతానికి చేరాయి. బాండ్ రాబడులు పెరగడంతో భారత్ వంటి వర్ధమాన దేశాల మార్కెట్లకు లిక్విడిటీ తగ్గొచ్చన్న భయాలతో మన మార్కెట్లు పడ్డాయి.

గత కొన్ని రోజులుగా కొనుగోళ్లవైపు మొగ్గుచూపిన విదేశీ సంస్థాగత మదుపర్లు మే 19న అమ్మకాలకు దిగారు. రూ.526 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు సైతం రూ.238 కోట్లు విలువైన షేర్లను విక్రయించారు.

భారత్-పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో 4 శాతం మేర లాభపడ్డాయి. ఈ క్రమంలో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం అమ్మకాల ఒత్తిడి కనిపించింది.

ముఖ్యంగా హెచ్డీఎఫ్సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ వంటి లార్జ్‌క్యాప్ స్టాక్స్లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి.

మళ్లీ కొవిడ్ కేసులు పెరుగుతుండడం కూడా మార్కెట్ సెంటిమెంట్ను ప్రభావితం చేసింది. ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్లో పెద్ద సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. భారత్లోని దక్షిణాది రాష్ట్రాల్లో కొత్తగా కొవిడ్ కేసులు నమోదు కావడమూ మార్కెట్ నెగటివ్గా తీసుకుందని అనలిస్టులు భావిస్తున్నారు.

## ధనుకా అగ్రిటెక్ సరి కొత్త కలుపునాశిని 'దినకర్'



తిరుపతి : దేశంలోని వ్యవసాయ రసాయన పరిశ్రమలో అగ్రగామి సంస్థ అయిన ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్, తాము రూపొందించిన సరికొత్త కలుపు నివారిణి "దినకర్"ను ఆవిష్కరించింది. "దినకర్" నాట్లు వేసిన వరి కోసం ప్రత్యేకంగా రూపొందించిన తర్వాతి తరం కలుపునాశిని. ఈ ఉన్నత స్థాయి ఆవిష్కరణ రైతులకు అత్యాధునిక, స్థిరమైన పంట సంరక్షణ పరిష్కారాలను అందించడంలో కంపెనీకి ఉన్న నిబద్ధతకు ఒక ముఖ్యమైన మైలురాయి ని సూచిస్తుంది.ఈ కార్యక్రమానికి భారతదేశం, జపాన్ల నుండి విశిష్ట అతిథులు హాజరయ్యారు. ముఖ్య అతి థులుగా హెూక్కో కెమికల్ ఇండస్ట్రీ కో. లిమిటెడ్, జపాన్కు చెందిన సీనియర్ మేనేజిం గ్ డైరెక్టర్ షినిచి హయకావాసాన్ , అంతర్జాతీయ విక్రయ మేనేజర్ కోచి ఒగిటాసాన్ హాజరయ్యారు. ధనుకా అంతర్జాతీయ భాగస్వాములు ఈ ఆవిష్కరణలో పాలుపంచు కున్నారు. ఈ కార్యక్రమంలో ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ ధనుకా విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. అదే విధంగా రమేష్ రెడ్డి - నేషనల్ సేల్స్ హెడ్, హుస్సే న్ వలి - జనరల్ మేనేజర్, సునీల్ కుమా ర్ - జనరల్ మేనేజర్, డా . ఎం. పరశు రామయ్య - సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మరియు హెర్బిసైడ్స్ పోర్ట్ఫోలియో మేనేజర్ అమిత్ మిశ్రా గారు ఇతర కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ మేనే జింగ్ డైరెక్టర్ రాహుల్ ధనుకా మాట్లాడుతూ, "దినకర్" తో భారతీయ వరి "దినకర్" లాంచ్ కార్యక్రమంలో రాజమండ్రి నుండి వచ్చిన వరి రైతు శ్రీనివాస్ డెలిగెట్లు వ చానెల్ భాగస్వా ముల సమక్షంలో "దినకర్"పై తన అనుభ వాన్ని పంచుకున్నారు. ఆయన ఇచ్చిన సాను కూల అభిప్రాయం "దినకర్" పనితీరుపై పాల్గొన్నవారిలో నమ్మకాన్ని బాగా పెంచింది. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ యొక్క ఆవిష్కరణ పట్ల ఉండే స్థిరమైన నిబద్ధతను ప్రతిబింబిస్తా యన్నారు.

## అమెజాన్ ఫ్యాషన్ జెన్ జెడ్ ఆన్‌లైన్ స్టోర్ 'సర్వ్' గా రీబ్రాండ్




బెంగుళూరు : అమెజాన్ ఫ్యాషన్, ఇంతకు ముందు నెక్ట్స్ జెన్ స్టోర్ అనే పేరు కలిగిన తన ప్రత్యేకమైన ఆన్‌లైన్ స్టోర్‌ఫ్రంట్‌ను ఇప్పుడు 'సర్వ్ , డిషింగ్ ఔట్ స్టైల్ అనే పేరుతో మళ్ళీ ప్రారంభించి, జెన్ జెడ్ పట్ల తన నిబద్ధతను రెండింతలు చేసింది. ఈ పదం 'సర్వ్ం అనగా "తమను తాము ఆత్మవిశ్వాసంతో, స్టైల్‌గా, ఆకట్టుకునేట్లు లేదా ఆకర్షణీయంగా ఉండేట్లు భావించే విధంగా తమను తాము ప్రెజెంట్ చేసుకోవటం"ం సమకాలీన జెన్ జెడ్ మాటల్లో లోతుగా అల్లుకుని ఉండటమే కాక, వివిధ తరాలు వాడే పదజాలంలో కూడా ఇది కనిపిస్తుంది. ఇది ఆత్మవిశ్వాసం కలిగిన, ఫ్యాషన్లు, సౌందర్యం, ఇంకా మరిన్నింటిలోనూ తమను తాము అభివ్యక్తీకరించుకోవటంలో ప్రత్యేకంగా కనిపించగలిగిన, స్ఫూర్తిని తనలో ఇముడ్చుకుంటుంది, ఒక ఆన్‌లైన్ స్టోర్‌గా మాత్రమే కాక, ఆన్-ట్రెండ్ స్టైల్స్‌ను అందించే ఒక డెస్టినేషన్ ఎప్పటికప్పుడూ తాజాదనాన్ని సముపార్జించుకుంటూనే, వ్యక్తిగత అభివ్యక్తీకరణను సశక్తీకరించేందుకు ఉపకరిస్తూ, ఈ ఆవిర్భావానికి 'సర్వ్ ' ప్రతిస్పం దిస్తుంది.

"2023లో జెన్ జెడ్ దేశంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టోర్ తర్వాత మేము ఇప్పుడు మా నిబద్ధతను 'సెర్వ్'తో మరింత పెంపొందిస్తున్నామని," నిఖిల్ సిన్హా, డైరెక్టర్, అమెజాన్ ఫ్యాషన్ ఇండియా చెప్పారు దాది ఏడాదికి 40 శాతం పెరుగుదల కనిపిస్తూ వచ్చింది. మేము కేవలం షాపింగ్ డెస్టినేషన్‌ను మాత్రమే కాక, ఒక సాంస్కృతిక వేదికను సృష్టించాము. అందుబాటులో ఉండే స్టైల్ ద్వారా, తద్వారా ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు మరియు సృజనాత్మకను అందరికీ అందుబాటు లోకి తేవటానికి వీలుకల్పించటం ద్వారా ఆ వేదిక, అధీకృతమైన స్వయం-వ్యక్తీకరణకు దోహదం చేస్తుంది." అన్నారు.

## 'వెహికల్ డిజిటల్ పాస్పోర్ట్‌ను ప్రారంభించిన హ్యుందాయ్ మోటార్



గురుగ్రామ్: భారతదేశంలోని ప్రముఖ స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్భారతదేశంలో కనెక్ట్ చేయబడిన కార్ టెక్నాలజీని అభివృద్ధి చేస్తూ హ్యుందాయ్ వెహికల్ డిజిటల్ పాస్పోర్ట్ను ప్రారంభించింది. డేటా విశ్లేషణలను ఉపయోగించి, హ్యుందాయ్ వెహికల్ డిజిటల్ పాస్పోర్ట్ బ్లూలింక్ ఎనేబుల్ చేయబడిన హ్యుందాయ్ వాహనాల సమగ్ర డిజిటల్ గుర్తింపును రూపొందించడానికి వాహన టెలిమాటిక్స్ మరియు సర్వీస్ రికార్డుల నుండి సమాచారాన్ని తీసుకుంటుంది.

హ్యుందాయ్ వెహికల్ డిజిటల్ పాస్పోర్ట్ పరిచయం గురించి హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కార్పొరేట్ ప్లానింగ్ ఫంక్షన్ హెడ్ జే వాన్ ర్యు మాట్లాడుతూ, దేశంలో కనెక్ట్ చేయబడిన కార్ల విప్లవంలో హ్యుందాయ్ ముందంజలో ఉంది. 2019లో హ్యుందాయ్ బ్లూలింక్ ప్రారంభించినప్పటి నుండి, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ దేశంలో 7 లక్షలకు పైగా కనెక్ట్ చేయబడిన కార్లను విక్రయించింది. సాఫ్ట్వేర్ డిఫైన్డ్ వెహికల్స్ ద్వారా నడిచే డేటా అనలిటిక్స్లో కొత్త అవకాశాలను తెలియజేస్తూ, బ్లూలింక్ ఎనేబుల్డ్ కార్లతో హ్యుందాయ్ కస్టమర్లకు విలువ ఆధారిత సేవగా మేము హ్యుందాయ్ వెహికల్ డిజిటల్ పాస్పోర్ట్ను అందిస్తున్నాము. ఈ సేవను ప్రారంభించిన ప్రపంచవ్యాప్తంగా మొట్టమొదటి హ్యుందాయ్ మోటార్ గ్రూప్ సంస్థగా హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ అవతరించింది. ఈ పరివర్తనాత్మక సేవ సమగ్ర డిజిటల్ వాహన స్కోర్కార్డ్ను ఉత్పత్తి చేస్తుంది.దీని ద్వారా ఉత్పత్తి చేయబడిన వాహన విశ్లేషణలు కస్టమర్లను బాధ్యతాయుతంగా డ్రైవ్ చేయడానికి మరియు నిర్వహణ షెడ్యూల్లను అనుసరించడానికి ప్రోత్సహిస్తాయని మేము ఆశిస్తున్నాము, ఇది సురక్షితమైన చలనశీలతకు దారితీస్తుంది. ముందస్తు యాజమాన్యంలోని హ్యుందాయ్ వాహనాలను కొనుగోలు చేసేటప్పుడు లేదా విక్రయించేటప్పుడు ఈ సేవ ఉపయోగకరమైన సాధనంగా ఉపయోగపడుతుందని, నిర్ణయం తీసుకునే ప్రక్రియలో పారదర్శకతను ప్రేరేపిస్తుందని మేము మరింతగా భావిస్తున్నా ము." అన్నారు.

## ముథూట్ ఫిన్ కార్ప్ ప్రచార కర్తగా షారుఖ్ ఖాన్




ముథూట్ బ్లూగా పేరొందిన, 138 సంవత్సరాల ఘన చరిత్ర గల ముథూట్ పప్పచ్చన్ గ్రూప్లో భాగమైన ముథూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్ తమ ప్రచారకర్త షారుఖ్ ఖాన్తో మూడు ఫిలింల ప్రకటనల క్యాంపెయిన్ను ఆవిష్కరించింది. భారతదేశపు సిసలైన గోల్డ్ లోన్ స్పెషలిస్టుగా ముథూట్ ఫిన్కార్ప్ స్థానాన్ని ఈ క్యాంపెయిన్ పటిష్టం చేస్తుంది. అలాగే ప్రతి భారతీయునికు పసిడి రుణాలను నిరాటంకంగా, సులభతరంగా అందుబాటులోకి తేవడంలో బ్రాండ్కు గల నిబద్ధతను స్పష్టం చేసే విధంగా ఉంటుంది.

"మా లేటెస్ట్ ప్రచార చిత్ర ప్రకటనలు, 138 ఏళ్ల పైగా వారసత్వం దన్నుతో భారతదేశపు సిసలైన గోల్డ్ లోన్ స్పెషలిస్టుగా మా స్థానాన్ని మేము మరింత పటిష్టం చేసుకునేందుకు దోహ దపడనున్నాయి. వినియోగదారులకు వినూత్నమైన, సౌకర్యవంతమైన ఆర్థిక సొల్యూషన్స్ అందించాలన్న మా విజన్ను నెరవేర్చే దిశగా ఈ ప్రచార కార్యక్రమం కీలక ముందడుగు కాగలదు. మా పసిడి రుణ ప్రక్రియ సరళత్వాన్ని, సౌలభ్యాన్ని తెలియజేసేందుకు మా ప్రచారకర్త తో మళ్లీ చేతులు కలపడం మాకెంతో సంతోషకరమైన విషయం. విశ్వసనీయమైన ఆర్థిక సేవల సంస్థగా ఇది మా ప్రతిష్టను మరింత పటిష్టం చేస్తుంది. మా కస్టమర్లు తమ లక్ష్యాలను సాధించడంలో తోడ్పడే మా పసిడి రుణాల సేవల సౌలభ్యాలను వివరించేందుకు ఆయన హాస్యచతురత, సమ్మోహనశక్తి తోడ్పడతాయి" అని ముథూట్ ఫిన్కార్ప్ సీఈవో షాజీ వర్గీస్ తెలిపారు.

## కొత్త ప్రచార కార్యక్రమాన్ని ఆవిష్కరించిన వి




భారతదేశపు దిగ్గజ టెలికం సంస్థ వి, 2024-25 ఆర్థిక సంవత్సరం 6 నెలల వ్యవధిలోనే దేశవ్యాప్తంగా 1,00,000కు పైగా టవర్లను ఏర్పాటు చేసిన మైలురాయిని అధిగమించిన సందర్భంగా కొత్త ప్రచార కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. తమ నెట్వర్క్ మౌలిక సదుపాయాలను భారీ స్థాయిలో వేగవంతంగా విస్తరించడం, పటిష్టపర్చుకోవడంలో వికి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. నెట్వర్క్ను పటిష్టపర్చుకున్న విషయాన్ని సరికొత్తగా, ఆకట్టుకునే విధంగా తెలియజేసే దిశగా సరికొత్త నెట్వర్క్ అవతార్లు - ది నెట్టీస్ తో Vi క్యాంపెయిన్ రూపొందింది. మొబైల్ టవర్స్ స్ఫూర్తితో యానిమేటెడ్ క్యారక్టర్లు ఇందులో ఉంటాయిఇటీవలి కాలంలో, నెట్వర్క్ విస్తరణలో విగణనీయమైన పురోగతి సాధించింది. ముంబై, చండీగఢ్, పాట్నాలో 5జీ సర్వీసులు ప్రారంభించింది. ఢిల్లీ, బెంగళూరులోనూ ప్రారంభించే సన్నాహాల్లో ఉంది. "నెట్వర్క్ను పెంచుకునే వ్యూహం అనేది కేవలం కార్యకలాపాలను విస్తరించడమే కాకుండా స్మార్ట్గా, వ్యూహాత్మకంగా వినియోగించుకోవడం కూడా లక్ష్యంగా చేపట్టబడింది. అత్యధిక ట్రాఫిక్ ఏరియాలకు ప్రాధాన్యతనివ్వడం, స్పెక్ట్రంను సమర్థవంతంగా ఉపయోగిం చుకోవడం, నాణ్యమైన ఇన్డోర్ అనుభూతిని అందించడంపై ప్రధానంగా దృష్టి పెట్టడం ద్వారా భవిష్యత్తులోనూ పటిష్టంగా నిలబడే, అత్యుత్తమ పనితీరు కనపర్చే నెట్వర్క్ను నిర్మిస్తున్నాం. ఆరు నెలల్లోనే అదనంగా 1 లక్ష టవర్లను ఏర్పాటు చేయడం, అత్యుత్తమ 4జీ అనుభూతిని అందించడంలో గుర్తింపును పొందడమనేది, మా కస్టమర్లు దీర్ఘకాలికంగా ప్రయోజనాలు పొందేలా, నిలకడగా, నాణ్యమైన కనెక్టివిటీని అందించడంలో వి కి గల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది" అని వి చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అవనీష్ ఖోస్లా తెలిపారు.

## గ్రీన్ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ తో రిలయన్స్ పవర్ ఒప్పందం



ముంబై, భారతదేశంలోని ప్రముఖ విద్యుత్ ఉత్పత్తి సంస్థల్లో ఒకటైన రిలయన్స్ పవర్ లిమిటెడ్ (రిలయన్స్ పవర్), భూటాన్ రాయల్ ప్రభుత్వ పెట్టుబడి విభాగం డ్రక్ హెూల్డింగ్ అండ్ ఇన్వెస్ట్మెంట్స్ లిమిటెడ్ యాజమాన్యంలోని గ్రీన్ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ ( తో దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందం కోసం వాణిజ్య కాలపు షీట్పై సంతకం చేసింది. ఈ సంచలనాత్మక చొరవ దక్షిణాసియా అంతటా ప్రాంతీయ క్లీన్ ఎనర్జీ ఇంటిగ్రేషన్ను ముందుకు తీసుకెళ్లడంలో మరియు సరిహద్దుల మధ్య మౌలిక సదుపాయాల సహకారాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

రిలయన్స్ పవర్ మరియు డిహెచ్ఐ సంయుక్తంగా 500 మెగా వాట్స్ స్థాపిత సామర్థ్యంతో 50:50 వెంచర్ ద్వారా భూటాన్ యొక్క అతిపెద్ద సౌర విద్యుత్ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తాయి. ఈ ప్రాజెక్టుకు బిల్డ్-ఓన్-ఆపరేట్ మోడల్ కింద రూ 2,000 కోట్ల వరకు మూలధన వ్యయం ఉంటుంది, ఇది భూటాన్ సౌరశక్తి రంగంలో ఇప్పటివరకు అతిపెద్ద ప్రైవేట్ రంగ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ను సూచిస్తుంది. ఈ మైలురాయి లావాదేవీ, అధిక-ప్రభావ, దీర్ఘకాలిక క్లీన్ ఎనర్జీ ఆస్తులలో మూలధన విస్తరణపై రిలయన్స్ పవర్ యొక్క నిరంతర దృష్టిని హైలైట్ చేస్తుంది, అదే సమయంలో ప్రాంతీయ విద్యుత్ మౌలిక సదుపాయాల రంగంలో దాని వ్యూహాత్మక స్థానాన్ని బలోపేతం చేస్తుంది.

భారతదేశం-భూటాన్ ఆర్థిక సహకారాన్ని బలోపేతం చేయడానికి దాని దీర్ఘకాలిక నిబద్ధతను బలోపేతం చేస్తూ, దాని పునరుత్పాదక ఇంధన పోర్ట్ఫోలియోను విస్తరించడంపై రిలయన్స్ గ్రూప్ యొక్క వ్యూహాత్మక దృష్టిని నొక్కి చెబుతుంది. రిలయన్స్ పవర్ యొక్క మొత్తం క్లీన్ ఎనర్జీ పైప్లైన్ 2.5 గెగా వాట్స్ పవర్ సోలార్ మరియు ∩2.5 గెగా వాట్సః పూర్ హవర్ వద్ద ఉంది, ఇది ఇంటిగ్రేటెడ్ సోలార్ ం బెస్ విభాగంలో భారతదేశంలో అతిపెద్ద ఉత్పత్తి దారు నిలిచింది.

## ఐఐటి హైదరాబాద్ - జపనీస్ వర్శిటీల

# పరస్పర విద్యా సహకారం



మాట్సు - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ మరియు జపాన్లోని షిమేన్ విశ్వవిద్యాలయం ఉమ్మడి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ను స్థాపించడానికి ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేశాయి. ఈ చొరవ భారతదేశం మరియు జపాన్ మధ్య విద్యా మరియు పరిశోధన సహకారాన్ని బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందంపై సంతకం చేసే కార్యక్రమం షిమేన్ విశ్వవిద్యాలయంలో జరిగింది మరియుఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, షిమేన్ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఒటాని హిరోకి మరియు జపాన్లోని భారత రాయబారి శ్రీ సిబి జార్జ్ పాల్గొన్నారు. IIT హైదరాబాద్ మరియు జపనీస్ విశ్వవిద్యాలయం మధ్య ఈ రకమైన మొదటి సహకార కేంద్రం ఇది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఒక ముఖ్యమైన విజయంగా పరిగణించబడుతుంది మరియు రెండు సంస్థల మధ్య సైన్స్ మరియు టెక్నాలజీ భాగస్వామ్యాలను మరింతగా పెంచడంపై దృష్టి పెడుతుంది. ఇది తదుపరి తరం మానవ వనరులకు శిక్షణ మరియు మార్పిడి అవకాశాలను కూడా ప్రోత్సహిస్తుంది.షిమేన్ విశ్వవిద్యాలయం జపాన్లోని షిమేన్ ప్రిఫెక్చర్లోని మాట్సు నగరంలో ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా, షిమేన్ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ టాట్సుయుకి యమమోటో మరియు ప్రొఫెసర్ నూతలపతి హేమంత్ రామన్ స్పెక్ట్రోస్కోపీ రంగంలో అధునాతన పరిశోధన మరియు అభివృద్ధిలో ఐఐటి హైదరాబాద్తో చురుకుగా సహకరించారు. ఈ ప్రాజెక్టులలో కొన్ని జపాన్ ప్రభుత్వం నుండి మద్దతు పొందాయి మరియు ఆశాజనకమైన ఫలితాలను చూపించాయి.ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ, "ఈ అవగాహన ఒప్పందం రెండు సంస్థల మధ్య లోతైన సహకారాన్ని పెంపొందించే కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. కలిసి, మేము ఆవిష్కరణ, పరిశోధన మరియు ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహిస్తాము, రెండు దేశాలకు ప్రకాశవంతమైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తాము." అన్నారు.

## తక్కువ కార్బన్ ప్లాస్టర్ పై ఈపిడి ని ఆవిష్కరించిన సెయింట్-గోబైన్ జిప్రోక్

: జిప్రోక్ ఇండియా ఏప్రిల్ 2024లో ప్రారంభించబడిన తక్కువ కార్బన్ ప్లాస్టర్ పై భారతదేశపు మొట్టమొదటి పర్యావరణ ఉత్పత్తి )ని సగర్వంగా ఆవిష్కరించింది. ఇది బాధ్యతాయుతమైన నిర్మాణ పరిణామంలో ఒక నిర్ణయాత్మక క్షణాన్ని సూచిస్తుంది. ఈ ఘనత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించడానికి పర్యావరణపరంగా బాధ్యతాయుతంగా తయారు చేయబడి ఈపిడి చే ధృవీకరించబడిన జిప్సం ప్లాస్టర్లను అందించే ఏకైక భారతీయ తయారీదారుగా జిప్రోక్ను నిలబెట్టింది. ఈ ప్రారంభోత్సవం గురించి సెయింట్-గోబైన్ జిప్రోక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సుదీప్ కోల్టే మాట్లాడుతూ: "జిప్రోక్ ఇండియాలో, స్థిరత్వం అనేది ఒక లక్షణం కాదుమేము ఎలా కనుగొంటాము, తయారు చేస్తాము మరియు నడిపిస్తాము అనే దానికి ఇది ప్రాథమికమైనది. భారతదేశపు మొట్టమొదటి తక్కువ కార్బన్ మరియు ఈపిడి వెరిఫైడ్ ప్లాస్టర్లతో, మేము ఉత్పత్తి పనితీరును పునర్నిర్మించడమే కాకుండా పర్యావరణం పట్ల మా బాధ్యతను మరింత ఊహించుకుంటున్నాము. రాబోయే తరాలకు నిర్మాణ పర్యావరణ వ్యవస్థను బాధ్యతాయుతంగా నిర్మించడానికి మరియు మెరుగ్గా నిర్మించడానికి సహాయపడటంలో ఇది ఒక సాహసోపేతమైన ముందడుగు." అని అన్నారు.

# అధికారులూ.. దుబారా వద్దు..

## మద్యం, సిగరెట్ కట్

## ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తగ్గించేందుకు చైనా చర్యలు

## ఈ మేరకు జిన్ పింగ్ ప్రభుత్వం ఆదేశాలు

చైనా : మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు చైనా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులోభాగంగా ప్రభుత్వంలోని అధికారులు ఖర్చులు తగ్గించుకోవాలని చైనా ప్రభుత్వం ఆదేశించింది. ప్రయాణాలు, మద్యం, సిగరెట్ ఖర్చులు తగ్గించుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని పేర్కొంది. ఈమేరకు అక్కడి అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అధ్యక్షుడు జిన్పింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగా అక్కడి ప్రభుత్వ అధికారులతో పాటు, అధికార పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం ప్రయాణాలు, మద్యం, సిగరెట్, ఆహారం, కార్యాలయాల అద్దెలు వంటివి తగ్గించుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ వనరులను ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరింది. దుబారాను తగ్గించాలని పేర్కొంది. ఈ దుబారా ఖర్చులు చేయడాన్ని సిగ్గుచేటు చర్యగా ప్రభుత్వం అభివర్ణించింది. కాలంలో స్థిరాస్తి విక్రయాలకు సంబంధించిన ఆదాయం విషయంలో చైనా నష్టాలను చూస్తోంది. అంతేకాక స్థానిక ప్రభుత్వాలపై అప్పుల భారం కూడా పెరిగిపోయింది. ఈ క్రమంలో అధికారులు చేసే ఖర్చులతో ఒత్తిడి పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. స్థానిక ప్రభుత్వాల ఆర్థికవృద్ధిని మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. అందులోభాగంగా అక్కడి అధికారులను ఖర్చులు తగ్గించుకోవాలని ఆదేశించింది.



# ఆరోగ్యకర ప్రపంచం కోసం 3 సూత్రాలు

■ ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ■ 'వన్ వరల్డ్ ఫర్ హెల్త్' తో ఎన్నో ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు భారత్ సహకారం ■ 'ఒక భూమి కోసం ఒక ఆరోగ్యం కోసం యోగా' థీమ్ తో యోగా డే ■ అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో పాల్గొనాలని ప్రపంచ దేశాలకు పిలుపు ■ గ్లోబల్ సౌత్ దేశాలతో సాంకేతికతలను పంచుకోవడానికి సిద్ధం

■ ప్రపంచ ఆరోగ్య సభలో వర్చువల్ గా ప్రధాని మోడీ ప్రసంగం



న్యూఢిల్లీ : 'వన్ వరల్డ్ ఫర్ హెల్త్' అనే ఉమ్మడి భావనతో ఎన్నో ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు భారత్ సహకారాన్ని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఆరోగ్యకరమైన ప్రపంచ సాధన కోసం మూడు సూత్రాలను పాటించాలని ప్రపంచ దేశాలకు ఆయన పిలుపునిచ్చారు. ఐక్య (సమ్మిళిత) భావన, సమగ్ర దృష్టి, సహకార భావంతో ప్రపంచ దేశాలు ముందుకు సాగితే ఆరోగ్యకరమైన ప్రపంచం సాకారం అవుతుందని మోదీ చెప్పారు. స్విట్జర్లాండ్లోని జెనీవాలో జరుగుతున్న 78వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సదస్సును ఉద్దేశించి దిల్లీ నుంచి వర్చువల్గా భారత ప్రధాని ప్రసంగించారు. భారత్లో అమలవుతున్న ఆయుష్మాన్ భారతపథకాన్ని సమ్మిళిత భావనకు గొప్ప నిదర్శనంగా మోదీ అభివర్ణించారు. అది ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకమని, దాని ద్వారా భారత్లో 58 కోట్ల మందికి ఉచిత చికిత్సను అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకాన్ని ఇటీవలే 70 ఏళ్లకుపైబడిన భారతీయులకూ విస్తరించామని మోదీ చెప్పారు. 'ఒక భూమి కోసం ఒక ఆరోగ్యం కోసం యోగా' అనే థీమ్తో ఈ సంవత్సరం జూన్ 21న భారత్లో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో పాల్గొనాలని ప్రపంచ దేశాలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచానికి యోగాను అందించిన భారతదేశం నుంచి ఈ ఆహ్వానాన్ని అందుకోవాలని కోరారు.

**గ్లోబల్ సౌత్ దేశాలకు అండగా నిలుస్తాం**

"భారతదేశం అందిపుచ్చుకున్న చాలా సాంకేతికతలను గ్లోబల్ సౌత్ దేశాలతో పంచుకోవడానికి మేం సిద్ధం. వారికి అండగా నిలుస్తాం. ఆయా దేశాల్లో ఉన్న ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సాయం చేస్తాం. ఆరోగ్య రంగంలో భారత్ తీసుకొచ్చిన డిజిటలైజేషన్ విధానాలు, సాంకేతికతల వల్ల ప్రభుత్వ ఖర్చులు చాలావరకు తగ్గాయి. ఆరోగ్య అంశాల్లో ఏ దేశమూ వెనుకబడిపోకుండా చూసుకుందాం" అని మోదీ ఈసందర్భంగా పేర్కొన్నారు.

**ఐఎన్బీతో ఒప్పందం- మోదీ అభినందనలు**

భవిష్యత్తులో వచ్చే మహమ్మారులను ప్రపంచదేశాలు సహకారంతో ఎదుర్కోవడమే లక్ష్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)కు చెందిన ఇంటర్ గవర్నమెంటల్ నెగోషియేటింగ్ బాడీ (ఐఎన్బీ)తో ఒప్పందంపై జరిగిన చర్చలు సక్సెస్ అయ్యాయి. ఇది గొప్ప విషయం. ఇందుకుగానూ డబ్ల్యూహెచ్ఓ, దాని సభ్య దేశాలను అభినందనలు అని మోదీ తెలిపారు. ఆరోగ్యకరమైన భూగ్రహాన్ని నిర్మిస్తూనే, భవిష్యత్తులో వచ్చే మహమ్మారులను సహకారంతో ఎదుర్కొనే విషయంలో ప్రపంచ దేశాలకు ఉన్న ఉమ్మడి నిబద్ధతకు ఈ ఒప్పందమే నిదర్శనమన్నారు.

**భారత్ హెల్త్ నెట్వర్క్ గురించి వివరించిన మోదీ**

"క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటు వంటి వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, వాటిని నిర్ధారించే ఆరోగ్య, వెల్నెస్ కేంద్రాల పెద్ద నెట్వర్క్ భారత్లో ఉంది. వేలాది మంది ప్రభుత్వ ఫార్మసిస్టు మార్కెట్ కంటే చాలా తక్కువ ధరకే అధిక నాణ్యత కలిగిన మందులను అందిస్తున్నారు" అని భారత ప్రధాని తెలిపారు. "దేశంలో జరిగే అన్ని రకాల వ్యాక్సినేషన్లను ట్రాక్ చేయడానికి వీలుగా భారతదేశానికి ఒక డిజిటల్ వేదిక ఉంది. దాని ద్వారా మేం గర్భిణులు, పిల్లల టీకా కార్యక్రమాన్ని సులభంగా మానిటర్ చేస్తాం. టెలీ మెడిసిన్ అనేది ప్రతీ ఒక్కరిని వైద్యులకు చేరువ చేసింది. భారత్లో ప్రారంభించిన ఉచిత టెలీ మెడిసిన్ సేవను ఇప్పటివరకు 34కోట్ల మందికిపైగా వినియోగించారు. దేశ ప్రజల ఆరోగ్య, బీమా రికార్డులను మేం డిజిటలైజ్ చేశాం" అని మోదీ వివరించారు.

**వేద శ్లోకంతో ప్రసంగం ముగింపు**

సర్వే భవంతు సుఖిన.. సర్వే సంతు నిరామయ.. సర్వే భద్రాణి పశ్యంతు మా క్శిచిత్ దుఖ్భాగ్ భవంతే అనే వేద శ్లోకాన్ని చదివి తన ప్రసంగాన్ని మోదీ ముగించారు. అందరూ సంతోషంగా ఉండాలి. అందరి ఆరోగ్య సమస్యలూ పరిష్కారం కావాలి. అందరికీ సన్మార్గమే కనిపించాలి. ఎవ్వరూ బాధల్లో మిగిలిపోకూడదు అనేది ఆ శ్లోకం సారాంశం.

# 11 ఏళ్లలో 151 విదేశీ పర్యటనలు

■ దౌత్య విజయాల కంటే ఫోటో అవకాశాలపైనే ఎక్కువగా దృష్టి

■ 72 దేశాలను సందర్శించి ఏం సాధించారు

■ కాల్పుల విరమణకు నేను మధ్యవర్తిత్వం వహించానని ట్రంప్ చెప్తున్నారు

■ ఇప్పటికే 7 సార్లు భారత దేశ సార్వభౌమత్వాన్ని ట్రంప్ అవమానించారు

■ అయినా కేంద్ర సర్కారు పెద్దలు పెదవి విప్పరు

■ ప్రధాని మోడీ విదేశాంగ విధానంపై ఖర్గే విమర్శలు



న్యూఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. ఆయన తరచుగా చేస్తున్న అంతర్జాతీయ పర్యటనలపై మంగళవారం ప్రశ్నించారు. గత 11 ఏళ్లలో 72 దేశాల్లో మోదీ 151 విదేశీ పర్యటనలు చేసినప్పటికీ, ప్రపంచ వేదికపై భారత్ ఒంటరిగా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపించారు. ప్రధాని పర్యటనలు దేశానికి అర్థవంతమైన ఫలితాలను ఇచ్చాయా? అని ప్రశ్నించారు. దౌత్య విజయాల కంటే ఫోటో అవకాశాలపైనే మోదీ ఎక్కువగా దృష్టి సారించారని ఆరోపణలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "గత 11 సంవత్సరాలుగా ప్రధాని మోదీ తరచుగా విదేశీ పర్యటనలు చేస్తున్నారు. కానీ మన భారతదేశం ఇప్పుడు ఒంటరిగా ఉంది! గత 11 సంవత్సరాల్లో ప్రధాన మంత్రి మోదీ 151 విదేశీ పర్యటనలు చేసి 72 దేశాలను సందర్శించారు. వీటిలో ఆయన 10 సార్లు అమెరికాను సందర్శించారు. అయినప్పటికీ మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం వల్ల మన దేశం ఒంటరిగా నిలుస్తుంది. విదేశాలను సందర్శించి ఫోటోలకు పోజులివ్వడమే ప్రధాన మంత్రి పనినా?" అని ఖర్గే ఆరోపణలు చేస్తూ ప్రశ్నించారు.దాయాది దేశం పాకిస్థాన్కు అంతర్జాతీయ ద్రవ్యనిధి 1.4 బిలియన్ డాలర్ల రుణం ఇవ్వడం, ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు సమయంలో అకస్మాత్తుగా కాల్పుల విరమణ ప్రకటించడం వంటి విషయాలను ప్రస్తావించారు మల్లికార్జున ఖర్గే. "పాక్కు ఐఎంఎఫ్ 1.4 బిలియన్ డాలర్ల రుణం అందించడం ద్వారా మద్దతు ఇచ్చింది. మన సైన్యం ఉగ్రవాదులపై కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పుడు అకస్మాత్తుగా కాల్పుల విరమణ ప్రకటన వచ్చింది" అని ఆయన తన పోస్ట్లో పేర్కొన్నారు.

భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం వహించారన్న వాదనలను మోదీ ప్రస్తావించలేదని విమర్శించారు. అది భారత విదేశాంగ విధానంలో స్పష్టత, పారదర్శకత లోపాన్ని సూచిస్తుందని వ్యాఖ్యానించారు. "భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణకు నేను మధ్యవర్తిత్వం వహించాను అని అమెరికా అధ్యక్షుడు ప్రకటించి మన దేశాన్ని దాదాపు 7 సార్లు అవమానించారు. ఉగ్రవాదులపై కఠిన చర్య తీసుకోవడంలో మొత్తం దేశం ఐక్యంగా ఉంది. కానీ ఇప్పటివరకు ట్రంప్ ప్రకటనల గురించి దేశ ప్రజలకు స్పష్టత ఇవ్వకుండా మోదీ జీ ఈ సమస్యను కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తున్నారు" అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరోపించారు.

# గోల్డెన్ టెంపుల్ లో 'ఆయుధాలకు' అనుమతి

## పాక్ క్షిపణులను గుర్తించడానికి వీలుగా స్వర్ణదేవాలయం లైట్లు నిలపివేత

## లెఫ్టినెంట్ జనరల్ సుమర్ ఇవాన్ ప్రకటన




అమృత్ సర్ : అమృత్సర్ స్వర్ణ దేవాలయాన్ని పాకిస్థాన్ లక్ష్యంగా చేసుకుందని అయితే, భారత్ సైన్యం దానిని సమర్థంగా తిప్పికొట్టిందని ఆర్మీ ఉన్నతాధికారులు ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై వైమానిక దళ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సుమర్ ఇవాన్ మాట్లాడుతూ.. దేశంలో అంతర్గత కలహాలు సృష్టించడానికి పాక్ ఇక్కడి ఆలయాలపై దాడులు చేస్తుందని తాము ఊహించామని అన్నారు. అనుకున్నట్లుగానే పంజాబ్లోని స్వర్ణ దేవాలయంపై దాడులకు కుట్ర పన్నుతున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయని అన్నారు.

అమృత్సర్లోని పవిత్ర స్వర్ణ దేవాలయానికి ముప్పు పొంచి ఉందని తాము సమాచారం ఇవ్వగానే అక్కడి పెద్దలు తమకు పూర్తిగా సహకారం అందించారని పేర్కొన్నారు. ఆయుధాలు తీసుకెళ్లడానికి ఆ ఆలయ ప్రధాన గ్రంథి (గురుద్వార్ పర్యవేక్షకుడు) సైనికులకు ప్రత్యేక అనుమతిని ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. "దేవాలయంలోని ప్రధాన ప్రదేశాల్లో సైనికులు తుపాకులతో మోహరించడానికి మాకు అనుమతి ఇచ్చారు. అంతే కాకుండా ప్రయోగిస్తున్న క్షిపణులను గుర్తించడానికి వీలుగా స్వర్ణదేవాలయంలోని లైట్లను ఆపివేయించారు. బహుశా ఎన్నో ఏళ్లుగా వెలుగుతున్న ఆ లైట్లు ఆపివేయడం ఇదే మొదటిసారి కావచ్చు. అందుకు వారికి కృతజ్ఞతలు" అని లెఫ్టినెంట్ జనరల్ పేర్కొన్నారు.

'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాకిస్థాన్ అక్కసుతో స్వర్ణ దేవాలయాన్ని (%+శీశ్రీనవఅ ఎవఎజూశ్రీవ%) లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్.. పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టారని తెలిపారు. మన స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారని మేజర్ జనరల్ వెల్లడించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వందలాది పాక్ డ్రోన్స్, మిసైల్స్ను పాక్ ప్రయోగించిందని.. మన ఎస్-400, ఆకాశ్ తదితర గగనతల రక్షణవ్యవస్థలు అద్భుతరీతిలో వాటిని నేలమట్టం చేశాయని తెలిపారు

# టర్కీ, అజర్ బైజాన్లకు భారతీయుల షాక్





టర్కీ : పాకిస్తాన్ మిత్ర దేశాలైన టర్కీ, అజర్ బైజాన్లకు భారతీయులు షాక్ ఇస్తున్నారు. తమతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో రుచిచూపిస్తున్నారు. ఇప్పటికే, టర్కీకి వెళ్లే పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గింది. మరోవైపు, అజర్ బైజాన్ కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా, ఈ రెండు దేశాలకు సంబంధించిన వీసా అప్లికేషన్స్ 42 శాతం తగ్గినట్లు ఒక నివేదిక తెలిపింది. ఇటీవల, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్కి టర్కీ, అజర్ బైజాన్ మద్దతు తెలిపాయి. టర్కీ ఏకంగా తన డ్రోన్లను ఇండియాకు వ్యతిరేకంగా పాకిస్తాన్కి ఇచ్చింది. దీంతో పాటు వీటిని ఆపరేట్ చేయడానికి ఇద్దరు టర్కిష్ వ్యక్తుల్ని కూడా నియమించింది. అయితే, భారత దాడుల్లో వీరిద్దరు కూడా మరణించారని తెలుస్తోంది. వీసా ప్రాసెసింగ్ ప్లాట్ఫామ్ అయిన అట్లీస్ అందించిన డేటా ప్రకారం, కేవలం 36 గంటల్లోనే, వీసా దరఖాస్తు ప్రక్రియ నుండి నిష్క్రమించిన భారతీయుల సంఖ్య 60 శాతం పెరిగింది. ఢిల్లీ, ముంబై వంటి మెట్రో నగరాల నుంచి టర్కీకి వెళ్లే వారు పెట్టుకున్న అప్లికేషన్స్లో 53 శాతం తగ్గదల కనిపించగా, ఇండోర్ జైపూర్ వంటి టైర్ -2 నగరాల నుంచి 20 శాతం తగ్గింది. కుటుంబ పర్యటనలతో సహా, గ్రూప్ వీసా అభ్యర్థనలు దాదాపుగా 49 శాతం తగ్గాయి. సోలో, కపుల్ అప్లికేషన్స్ 27 శాతం తగ్గాయి. టర్కీ, అజర్ బైజాన్ బదులుగా చాలా మంది థాయ్లాండ్, వియత్నాం వంటి ఆగ్నేయాసియా దేశాలతో పాటు ఈజిప్ట్ వంటి దేశాల వీసాల కోసం అప్లికేషన్స్ పెరిగినట్లు డేటా చూపిస్తోంది.

# పీవోకేలోని పాక్ సైనిక స్థావరాలు ధ్వంసం

## దాయాదికి ఆపరేషన్ సిందూర్ తో భారీ నష్టం




న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్తో భారత్ సత్తా ఏంటో పాకిస్థాన్ తో పాటు యావత్ ప్రపంచానికి తెలిసొచ్చింది. అత్యంత కచ్చితత్వంతో భారత సైన్యం చేసిన దాడుల్లో పాకిస్థాన్కు భారీగా నష్టం వాటిల్లింది. ఆపరేషన్ సిందూర్లో భాగంగా సైన్యానికి చెందిన చినార్ కాప్స్ జరిపిన దాడుల్లో పాకిస్థాన్ సైనిక మౌలిక సదు పాయాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్-%ూశిఖ%లో లీపా వ్యాలీలోని పాక్ సైనిక మౌలిక సదుపాయాలే లక్ష్యంగా చినార్ కాప్స్ దాడులు చేసినట్లు సైనిక వర్గాలు వెల్లడించాయి.

**ఇంకా ఎక్కువ సమయం పట్టినా!**

ఈ దాడుల్లో పాక్ సైనిక మౌలిక సదుపాయాలు పూర్తిగా ధ్వంసమైనట్లు పేర్కొన్నాయి. పాక్కు చెందిన మూడు సైనిక స్థావరాలను.. పూర్తిగా ధ్వంసం చేసినట్లు చెప్పాయి. అందులో ఆయుధ గిడ్డంగి, ఇంధన నిల్వల స్టోరేజ్, గన్నరీతో పాటు ఇతర స్థావరాల లక్ష్యంగా దాడులు జరిపామని సైనిక వర్గాలు వివరించాయి. తాము ఏ స్థాయిలో విధ్వంసం సృష్టించామంటే వాటిని పునరుద్ధించడానికి పొరుగుదేశానికి కనీసం 8 నుంచి 12 నెలల సమయం పడుతుందని అధికారులు చెప్పారు. ఇంకా ఎక్కువ సమయం పట్టినా కూడా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. లీపా వ్యాలీలో ఖాళీగా ఉన్న సైనిక భవనాలు ఎక్కువగా ఉన్నప్పటికీ నష్టం ఎక్కువగా ఎక్కడ జరుగుతుందో వాటినే లక్ష్యంగా చేసుకుని కచ్చితమైన దాడులు చేసినట్లు భారత సైనిక వర్గాలు వెల్లడించాయి.

**భారత స్థావరాలు చెక్కుచెదరలేదు**

అటు పాకిస్థాన్ కూడా భారీ ఆయుధాలతో భారత సైనిక స్థావరాలపై దాడులకు చేసిందని సైనిక వర్గాలు పేర్కొన్నాయి. వైమానిక దాడులతో పాటు పాక్ సైన్యం చేసిన దాడులను భారత బలగాలు సమర్థంగా అడ్డుకున్నట్లు చెప్పాయి. అందువల్ల ఎటువంటి నష్టం జరగలేదని తెలిపాయి. పాక్ వైమానిక దాడులను అడ్డుకోవడంలో స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్దీప్ రాడార్ వ్యవస్థ అద్భుతంగా పనిచేసిందని భారత సైన్యం తెలిపింది. ఈ ఆపరేషన్లో భారత స్థావరాలు చెక్కుచెదరలేదని అదే సమయంలో శత్రువుల స్థావరాలకు భారీగా నష్టం చేరుకూరినట్లు సైనిక వర్గాలు చెప్పాయి.

**మసీదులో దాక్కొన్న పాక్ కమాండర్ ముందు!**

ఆపరేషన్ సిందూర్ లో భాగంగా మే 7వ తేదీన %ూశిఖ%లోని ముజఫరాబాద్లో చినార్ కాప్స్ చేసిన దాడులకు భయపడి పాక్ 75వ పదాతిదళం కమాండర్ మసీదులో దాక్కున్నట్లు అధికారులు చెప్పారు. దాదాపు 25 నిమిషాలు పాటు ఈ ఆపరేషన్ జరిగిందని పేర్కొన్నారు. తమ బలగాల దాటిని తట్టుకోలేక పారిపోయి మసీదులో దాక్కొన్న పాక్ కమాండర్ ముందు ప్రాణాలు కాపాడుకోండి అని పాక్ దళాలకు ఆదేశాలు ఇచ్చినట్లు వారి కమ్యూనికేషన్లను ట్రాక్ చేసినప్పుడు తమకు తెలిసిందని సైనిక వర్గాలు వెల్లడించాయి. ఆపరేషన్ సిందూర్లో 64 మంది పాకిస్థాన్ సైనికులు, అధికారులు మృతి చెందారని భారత సైన్యం ప్రకటించింది. మరో 96 మంది పాక్ సైనికులు గాయపడినట్లు వెల్లడించింది. తమ ప్రతీకారం 1:3 నిష్పత్తిలో ఉంటుందని..భారత బలగాలు గట్టి హెచ్చరికలు పంపాయి. పాకిస్థాన్ ఒక్కసారి దాడి చేస్తే అందుకు బదులుగా భారత్ మూడు రెట్లు తీవ్రంగా దాడి చేస్తుందని వెల్లడించాయి.

**పాక్ మొత్తంపై దాడి చేసే సామర్థ్యం!**

మరోవైపు, భారత్ తలుచుకుంటే పాక్ మొత్తంపై దాడి చేసే సామర్థ్యం మనకు ఉందన్నారు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ డీజీ లెఫ్టినెంట్ జనరల్ సుమేర్ ఇవాన్ డి కున్హా. అలా జరిగితే దాయాది ఏదైనా కలుగు వెతుక్కుని అందులో దాక్కోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. ఆపరేషన్ సిందూర్లో అధునాతన స్వదేశీ సాంకేతికత, దీర్ఘ శ్రేణి డ్రోన్లు, గైడెడ్ మిస్సైళ్లు కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. సరిహద్దుల్లో చొరబాట్లను అడ్డుకోవడంతో పాటు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడటమే మా ప్రథమ ప్రాధాన్యమని చెప్పారు. కేవలం సైనికులే కాదు వారి కుటుంబాలు, యావత్ భారతావని గర్వపడుతోందంటూ ఆనందం వ్యక్తం చేశారు.

# ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పదవీ కాలం పొడిగింపు



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ కుమార్ దేకా పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు పొడిగించింది. ఆయన పదవీకాలం పొడిగింపునకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ఈ ఏడాది జూన్ 30న తపన్ కుమార్ దేకా పదవీ విరమణ చేయాల్సి ఉంది. కాగా, ఆయన పదవీకాలాన్ని ఏడాది పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ పొడిగిస్తూ ఏసీసీ నిర్ణయం తీసుకున్నట్టు మంగళవారంనాడు ఒక అధికారిక ఉత్తర్వులో పేర్కొన్నారు.హిమాచల్ ప్రదేశ్ కేడర్కు చెందిన 1988 బ్యాచ్ అధికారి అయిన దేకా.. 2022లో రెండేళ్ల కాలానికి ఐబీ చీఫ్గా నియమితులయ్యారు. 2023లో ఆయన పదవీకాలాలన్ని పొడిగించారు. అది ఈ ఏడాది జూన్తో ముగియాల్సి ఉండటంతో మరో ఏడాది పదవీకాలాన్ని పొడిగించారు. భారతదేశ కౌంటర్ టెర్రరిజం స్ట్రాటజీలో ఆయనకు విశేషానుభవం ఉంది. టెర్రరిస్టు నెట్వర్కు, తిరుగుబాటు గ్రూపులను టార్గెట్ చేయడంతో పాటు పలు ఆపరేషన్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2008 ముంబై ఉగ్రదాడి సమయంలో కౌంటర్ ఆపరేషన్కు బాధ్యత వహించారు.

# ఆసియా దేశాల్లో మళ్లీ కరోనా?

## హాంకాంగ్, సింగపూర్, థాయ్లాండ్తోపాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి - మరోమారు విజృంభించే అవకాశం ఉన్నట్టు పలు నివేదికల వెల్లడి



వాసింగ్టన్ : యావత్ ప్రపంచాన్ని కకావికలం చేసిన కరోనా మహమ్మారి .. కొన్ని దేశాల్లో మళ్లీ ప్రభావం చూపిస్తోంది. ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్లాండ్తో పాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. భారత్లోనూ కొన్ని కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది.

**వేల సంఖ్యలో కేసులు..**

సింగపూర్ ఆరోగ్యశాఖ నివేదిక ప్రకారం ఏప్రిల్ చివరి వారంలో 14వేల కరోనా (%జశీజఱం% 19) కేసులు వెలుగుచూశాయి. అంతకుముందు వారం కూడా దాదాపు 11వేల పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. నిత్యం 100 మంది బాధితులు ఆసుపత్రుల్లో చేరుతుండగా.. ఐసీయూలో చేరికలు మాత్రం అతి స్వల్పంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

థాయ్లాండ్లోనూ వారానికి వేల సంఖ్యలో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. మే రెండో వారంలోనే 33వేల కేసులు రికార్డయినట్లు అంచనా. ఒమిక్రాన్ తరగతికి చెందిన ఎక్స్ఈసీ వేరియంట్ వల్లే కేసుల సంఖ్య పెరుగుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అటు హాంకాంగ్లోనూ కొవిడ్ వ్యాప్తి విపరీతంగా పెరిగింది.

**అధికారులూ.. దుబారా వద్దు.. మద్యం, సిగరెట్ కట్: చైనా**

చైనాలో కూడా కొవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు అక్కడి ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఫ్లూ తరహా లక్షణాలతో గత ఐదు వారాలుగా ఆసుపత్రులకు వెళ్తున్న వారి సంఖ్య సాధారణంతో పోలిస్తే రెట్టింపు అయినట్లు తెలిపింది. కేసుల పాజిటివిటీ రేటు 7.8శాతం నుంచి 16శాతానికి పెరగగా.. ఆసుపత్రి చేరికలు 3శాతం నుంచి 6శాతానికి పెరిగినట్లు సమాచారం.

**పెరుగుదలకు కారణమేంటి..?**

ఆసియా దేశాల్లో ప్రస్తుతం వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. స్థానికంగా సీక్వెన్స్ చేసిన కేసుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ కేసులు ఇవేనని పేర్కొంది. ప్రస్తుత కొవిడ్-19 వ్యాక్సిన్లో జేఎన్.1 వేరియంట్ను ఉపయోగించినట్లు వెల్లడించింది.

సీజనల్ వాతావరణ పరిస్థితులు, సామూహిక కార్యక్రమాలు, ప్రయాణాలు పెరగడం కేసుల పెరుగుదలకు కారణంగా సింగపూర్ ఆరోగ్యశాఖ పేర్కొంది. ప్రజల్లో రోగనిరోధక శక్తి క్షీణించడం కూడా ఇందుకు కారణమని చెప్పింది. కరోనా వైరస్ స్థానిక వ్యాధిగా పరిణామం చెందిందని హాంకాంగ్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు ప్రస్తుత వ్యాప్తికి సంబంధం ఉందని, దీంతోపాటు హెర్డ్ ఇమ్యూనిటీ తగ్గడం కూడా మరో కారణంగా పేర్కొంది. అయితే, ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్' మాత్రమేనని, ఆందోళన కలిగించే రకం (%ఝతీఱఝత్ శీట జశీఅఎవతీఅ%) కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇదివరకే స్పష్టం చేసింది.

# గుల్జార్ హౌస్ ప్రమాద ఘటనపై నిష్పక్షపాత విచారణ చేయించాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పాతబస్తీ గుల్జర్ హౌస్ అగ్నిప్రమాదంలో మరణించిన మోదీ అగర్వాల్ కుటుంబ సంతాప సభకు ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజాసింగ్ లు హాజరయ్యారు. మృఎతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.చార్మినార్, గుల్జర్ హౌస్ వద్ద షార్ట్ సర్క్యూట్ జరిగి 17 మంది చనిపోవడం యావత్ సమాజాన్ని కలిచివేసిందన్నారు. అగ్నిప్రమాదం ఏ సమయంలో జరిగింది, ఎన్ని గంటలకు ఫోన్ వెళ్ళింది, ఏ టైం కు రెస్క్యూ సిబ్బంది వచ్చారు అనే దానిపై ముఖ్యమంత్రిని రాజకీయాలకు, వివక్షకు ఆస్కారం లేకుండా సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చార్మినార్, బేగంబజార్, ఓల్డ్ సిటీలో నిర్మాణాలు ఎప్పుడో కట్టినవి కాబట్టి ఇలాంటి ఘటనలు మళ్ళీ మళ్ళీ జరగకుండా ఉండాలంటే ఒక సమగ్రమైన ప్రణాళిక చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలతో మీటింగ్ ఏర్పాటు చేసి పరిస్థితుల్ని ఎస్సెట్ చేసి ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఫైర్ డిపార్ట్మెంట్, వైద్య సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఒకటే కుటుంబంలో 17 మంది చనిపోవడం అనేది చాలా బాధాకరం. ఆ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు, దుఃఖాలు మరొకరికి రాకూడదు అంటే ప్రభుత్వం సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలని కోరారు.

# భూ భారతి చట్టం
# పేద ప్రజల చుట్టం



● భూ భారతి 18 రాష్ట్రాల్లో అమలు తీరును పరిశీలించిన అనంతరం రూపొందించడం జరిగింది ● భూ భారతిని అమలు చేయడానికి ఆరు నెలలు కాలం పట్టింది ● రాష్ట్రంలో మొదటగా భూభారతి చట్టాన్ని నాలుగు మండలాలలో పైలట్ ప్రాజెక్టుగా అమలు ● గత ప్రభుత్వం రూపొందించిన చట్టం నలుగురికి చుట్టంగా మారింది ● కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం భూదేవికి భరోసా ఇచ్చే ప్రభుత్వం ● రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయబోతున్న భూభారతి చట్టం పేద ప్రజలకు చుట్టంగా మారనున్నదని రాష్ట్ర రెవెన్యూ ,గృఎహ నిర్మాణ ,పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా అమలవుతున్న భూభారతి అమలు తీరుపై భీమారం మండలంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భూములున్న ఆసాముల రైతన్నల సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని తీసుకొని రావడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టాన్ని అమలు చేయడానికి దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలలో అమలవుతున్న రెవెన్యూ చట్టాలలోని సానుకూల అంశాలను పరిగణలోకి తీసుకుని అమలు చేయడానికి ఆరు నెలల కాలం పట్టిందని అన్నారు. భూ భారతి చట్టాన్ని శాసనసభలో ప్రవేశపెట్టి అనంతరము ప్రజాభిప్రాయ సేకరణ మేరకు వెబ్సైట్లో పెట్టి లక్షలాది ప్రజల అభిప్రాయం మేరకు రూపొందించిన చట్టమే భూభారతి చట్టమని అన్నారు. గత ప్రభుత్వం హయాములో ధరణి పేరుతో రైతులను, సామాన్య ప్రజలను దగా చేసిందని అన్నారు. నలుగురి కోసం నాలుగు గోడల మధ్య రూపొందించిన చట్టమే ధరణి అని, దీనితో సామాన్యులు, రైతులు ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారని అన్నారు. ప్రజల, రైతుల సమస్యల పరిష్కారం కోసమే రూపొందించిన చట్టం భూభారతి అని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే ఇందిరమ్మ రాజ్యంలో భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా మొదటగా నాలుగు జిల్లాలలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని, అనంతరం 28 జిల్లాలలోని మండలాలలో సైతం అమలుకు శ్రీకారం చుట్ట నున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ,ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం దిశగా భూ భారతి చట్టాన్ని తీసుకొని రావడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం అమలులో రెవెన్యూ అధికారుల పాత్ర ఎంతగానో ఉంటుందని అన్నారు. గతంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, ధనాన్ని కోల్పోయారని అలాంటి అవకాశం లేకుండా ఈ చట్టంలో రెవెన్యూ అధికారులు ఎవరినైనా వేధింపులకు గురి చేస్తే చర్యలు తీసుకోవడానికి ఈ ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. సమస్యలు ఉన్న ప్రజలు, రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే నేరుగా దరఖాస్తులు సమర్పించుకున్న వారి వద్దకు రెవెన్యూ అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృఎషి చేస్తారని అన్నారు. 2020 అనంతరము సాదా బైనామాల సమస్యలపై కోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఆ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు .రైతుల మధ్య ,అటవీ అధికారుల మధ్య నెలకొన్న సరిహద్దు వివాదాలపై పరిష్కారాలను నివారించాలని స్థానిక కలెక్టర్లను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదోడి ప్రభుత్వం, పేదల ప్రభుత్వం ,భూదేవికి భరోసా ఇచ్చే ప్రభుత్వమని అన్నారు. గత ప్రభుత్వంలో చట్టాన్ని చుట్టంగా చేసుకొని పాలకులు భూములు స్వాధీనం చేసుకున్నారని, ఆ చట్టానికి పేద ప్రజలు, రైతులు ఇబ్బందులను ఎదుర్కొన్నారని, ఆ ఇబ్బందులను అధిగమించడానికి తెలంగాణ వ్యాప్తంగా భూ భారతి చట్టాన్ని అమలు చేసి ,పేద ప్రజల రాజ్యంగా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూరు ,బెల్లంపల్లి ఎమ్మెల్యే లు వినోద్, వివేక్ ,కాంగ్రెస్ నాయకులు, అధికారులు ,రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరం అవినీతి వ్యవహారంలో కేసీఆర్కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 5 లోపు కమిషన్ ఎదుట హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. కేసీఆర్తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందజేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారంలో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్ను ఏర్పాటు చేసింది. దాదావు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలల పాటు (జూలై 31) వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు బహిరంగంగా విచారించింది కమిషన్. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ ఎంక్వైరీ చేసింది. ఈ ఏడాది పాటు సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదావు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదావు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టో కీలక పాత్ర పోషించిన కేసీఆర్ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. జూన్ 5లోవు వీళ్లు కమిషన్ ముందు హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ నోటీసుల్లో పేర్కొన్నారు. జూన్ 5 లోపు వాళ్లు ఎంచుకున్న తేదీ అయినా లేదా కమిషన్ నిర్ణయించిన తేదీల్లో విచారణ హాజరుకావాల్సిందిగా నోటీసులు తెలియజేశారు. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

## బీసీ బిల్లులను 9వ షెడ్యూల్లో చేర్చేలా
## ఆర్.కృష్ణయ్యే చొరవ తీసుకోవాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉందని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ జీవన్రెడ్డి అన్నారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగాల్లోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి వీలుగా బిల్లులను ఆమోదించి. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని కోరుతూ కేంద్రానికి పంపిందన్నారు. ఈ విషయంలో బీజేపీ ఎంపీ ఆర్.కృఎష్ణయ్య చొరవ చూపి.. ఆ పార్టీ కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలంటూ కృఎష్ణయ్య చేసిన వ్యాఖ్యలపై గాంధీభవన్లో జీవన్రెడ్డి ఈ మేరకు స్పందించారు. హైదరాబాద్ నగరంలో పాత కరెంటు వైర్లన్నీ మార్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు కోరారు. ఏళ్ల తరబడి ఉన్న వైరింగ్తో నిత్యం పాత ఇళ్లలోనే అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని.. ఈ సమస్యను సర్కారు సీరియస్గా తీసుకోవాలన్నారు.

# కేసీఆర్‌కు నోటీసులు..

## స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్కు కాళేశ్వరం (ప్రాజెక్ట్లు) విచారణ జరువుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పెద్దపల్లిలో మంత్రి శ్రీధర్ బాబు విలేకర్లుతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ విచారణ జరువుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరు కావాలని ఆయన స్పష్టం చేశారు. నోటీసులు ఇప్పుడే కదా ఇచ్చింది.. ఆయన వెళ్తారనే తాను అనుకుంటున్నానన్నారు. అయితే చట్టం ముందు అందరూ సమానమేనని ఆయనని చెప్పారు. తప్పు చేయక పోతే భయం ఎందుకు అంటూ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాళేశ్వరంలో తనపై కేసీఆర్ పెట్టిన కేసులు ఎదుర్కొన్నానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన తప్పేం లేదంటూ కేసును కోర్టు కొట్టేసిందన్నారు. ఎనిమిదేళ్ల పాటు.. ఈ కేసులతో పోరాడానని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. మరోవైపు గత కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్లాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించింది. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ ప్రాజెక్టోని కొన్ని పిల్లర్లు కుంగాయి. ఈ నేపథ్యంలో దీనిని నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రచారాస్త్రంగా మలుచుకొంది. తాము అధికారంలోకి వస్తే.. దీనిపై విచారణ జరిపిస్తామని ప్రకటించింది. ఇక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో జస్టిస్ పిసి ఘోష్ సారథ్యంలో కమిషన్ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్.. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంపై విచారణ చేపట్టింది. అందులోభాగంగా ఇప్పటికే వరకు ఉన్నతాధికారులు విచారణకు హాజరుకావాలంటూ నోటీసులు జారీ చేసింది. అయితే తాజాగా నాటీ సీఎం కేసీఆర్తోపాటు ఆయన హయాంలో ఆర్థిక శాఖ మంత్రులుగా పని చేసిన ఈటల రాజేందర్, హరీశ్ రావులకు సైతం నోటీసులు జారీ చేసింది. వీరింతా విడివిడిగా విచారణకు హాజరుకావాలంటూ జారీ చేసిన నోటీసుల్లో కమిషన్ స్పష్టం చేసింది. దీంతో కేసీఆర్.. ఈ విచారణకు హాజరువుతారా? లేదా అన్న సందేహం పలువురిలో వ్యక్తమవుతోంది.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య డీల్

### బీజేపీ నేత సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కొన్ని వేల కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తి చేశారని బీజేపీ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. సాగునీరు ఇచ్చే సమయానికి ఆ ప్రాజెక్టు కుంగిపోయిందని చెప్పారు. కాళేశ్వరం కూలడానికి కారణమేవరో తేల్చడానికి ఇంత ఆలస్యమెందుకని ప్రశ్నించారు. కాళేశ్వరం విచారణను నీరు గార్చేందుకు ప్రయత్నం జరుగుతోందని అన్నారు. విద్యుత్తు కొనుగోళ్ల విషయంలోనూ విచారణను నీరుగార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య డీల్ కుదరడం వల్లే ఈ విచారణలను పక్కదోవ పట్టిస్తున్నారని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వం ధాన్యాన్ని కొనకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. దళారులకు ధాన్యం వదిలిపెట్టడంతో ఇష్టారాజ్యంగా మారిందని విమర్శించారు. ధాన్యం కొనేవారు లేక రైతులు నష్టపోతున్నారని అన్నారు. ధాన్యం కేంద్రాలను మండల స్థాయిలో ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఈ అంశంపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. బీర్లు, భూములు అమ్ముతున్న ప్రభుత్వం తాజాగా రాష్ట్రమంతా అందాల భామలను తిప్పుతోందని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి ఆలస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎంపిక రొటీన్ ప్రాసెస్లో జరుగుతుందని తెలిపారు. త్వరలో అధ్యక్షుడి ఎంపిక ఉంటుందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు.

## బహిరంగ లేఖలు రాయడం మాని హరీష్ రావు గారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి అంగన్వాడీ టీచర్ల జీతాలపై సీఎంకు మాజీ మంత్రి హరీష్ రావు రాసిన బహిరంగ లేఖపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా మినీ అంగన్వాడీ టీచర్ల పట్ల బాధ్యత ఉంటే.. పదేళ్లలో వారిని మెయిన్ అంగన్వాడీలుగా ఎందుకు పదోన్నతులు కల్పించ లేదని హరీష్ రావును ప్రశ్నించారు. ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ఎన్నికల ముందు మొక్కుబడి జీవోలు ఇచ్చి చేతులు దులువుకున్న చరిత్ర మీదని మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా ఉండి మిని అంగన్వాడీలకు పదోన్నతులు రాకుండా అన్యాయం చేసింది హరీష్ రావేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పదేళ్లు మీకు పట్టని మినీ అంగన్వాడీల సమస్యలు..అధికారం పోగానే గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు సీతక్క. ఓట్ల కోసమే అప్పట్లో జీవోలు ఇచ్చి చేతులు దులువుకున్నారు. ఆ జీవోలు ఓట్ల జీవోలే. ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా జారీ చేసిన జీవోలు పనికి రాకుండా పోయాయి. ఇప్పుడు తాము జీవోలను చట్టబద్ధంగా, పకడ్బందీగా అమలు చేసి చూపిస్తున్నాం అని మంత్రి సీతక్క మండిపడ్డారు.మీరు అంగన్వాడీలను మోసం చేస్తే...తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే చట్టబద్ధంగా, ఆర్థిక శాఖ అనుమతులతో 3438 మంది మినీ అంగన్వాడీ టీచర్లకు పదోన్నతులు కల్పించామని గుర్తు చేశారు మంత్రి సీతక్క. ఎన్నో చిక్కుముడులని చేదించి, భవిష్యత్తులో ఏలాంటి న్యాయపరమైన అడ్డంకులు తలెత్తకుండా..ఏప్రిల్ 2025లోనే ఈ ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేసి, ఈ నెల నుంచే మెయిన్ అంగన్వాడీల తరహాలోనే మిని అంగన్వాడీలకు జీతాలు చెల్లిస్తున్నామన్నారు. మిన్ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసి..టీచర్లుకు తోడుగా హెల్పర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. పదేళ్లు మీ పాలన వల్ల బాధపడ్డ ప్రజలకు హరీష్ రావు బహిరంగ క్షమాపణ చేబితే బాగుంటుందన్నారు మంత్రి సీతక్క. బహిరంగ లేఖ రాయడం కన్నా..అంతరాత్మను ప్రశ్నించుకోవాలని సూచించారు సీతక్క. అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేస్తూ, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల అభ్యున్నతికి పని చేస్తున్నాం. పదేళ్ల మీ దుష్పరి పాలన పాపం ఒక్కరోజులో పోదు. దశాబ్ద కాలవు సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## రాజ్ భవన్‌లో దొంగలు! చిక్కిన దొంగ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో మరో సంచలనం ఘటన చోటు చేసుకుంది. ఈ సారి ఏకంగా రాజ్ భవన్లో దొంగలు పడటం జరిగింది. నిత్యం హై సెక్యూరిటీతో ఎంతో హడావిడిగా ఉండే రాజ్భవన్లో ఓ అగంతకుడు చేతి వాటం చూపించాడు. రాజ్ భవన్లో విలువైన హార్డ్ డిస్కు చోరీకి అందుబాటులో ఉన్నాయి. ఈ మేరకు సుధర్మ భవన్లో మొత్తం 4 హార్డ్ డిస్కు మాయం అయినట్లు రాజ్భవన్ సిబ్బంది పోలీసులకు మంగళవారం (మే 20) ఫిర్యాదు చేశారు. రాజ్భవన్లోని సుధర్మ భవన్లో 4 హార్డిస్కు మాయం అయ్యాయి. పోలీసులకు రాజ్భవన్ సిబ్బంది ఫిర్యాదు చేయడంతో మొదటి అంతస్తులో ఉన్న రూమ్ నుంచి హార్డిస్కను ఎత్తుకెళ్లినట్టు సీసీ ఫుటేజ్లో పేర్కొన్నారు. మే 14వ తేదీ రాత్ర హార్డిస్కు ఎత్తుకెళ్లినట్టు నిర్ధారించారు. హార్డిస్కలో రాజ్భవన్ వ్యవహారాలతోపాటు.. కీలకమైన కొన్ని రిపోర్టు, ఫైల్స్ ఉన్నట్టు సమాచారం. 14వ తేదీన హెల్మెట్తో కంప్యూటర్ రూమ్లోకి వెళ్లింది ఎవరు..? అనే ప్రస్తుతం పోలీసులు దానిపై దృఎష్టిసారించారు. చోరీ ఘటనలో నిందితుడిని పోలీసులు గుర్తించారు. గతంలో అక్కడి కంప్యూటర్లో ఈ పనిచేసిన శ్రీనివాస్ అనే వ్యక్తి చోరీ పేర్కొన్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు. అనంతరం నిందితుడి నుంచి హార్డ్ డిస్కు స్వాధీనం చేసుకున్నారు. రాజ్ భవన్లో పనిచేసే ఓ మహిళ ఫొటోలను అక్కడి ఔట్ సోర్సింగ్ సిబ్బంది శ్రీనివాస్ మార్ఫింగ్ చేశాడు. పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేయగా నిందితుడిని అరెస్టు చేశారు. అయితే భవన్ అధికారులు విచారణకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అసలు నిందితుడు శ్రీనివాస్గా గుర్తించి, అరెస్టు చేసినట్లు రాజ్ ఏసీపీ మోహన్ కుమార్ తెలియజేశారు.

# ఆదర్శ డాక్టర్ అస్తమయం



● డాక్టర్ బి ప్రతాపరెడ్డి చికిత్స పొందుతూ మృతి ● ఒకవైపు డాక్టర్ వృత్తి మరోవైపు రాజకీయం
● పేదల డాక్టర్‌గా గుర్తింపు నిస్వార్థ రాజకీయ నేతగా ముద్ర ● ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నేపథ్యం
● తుది శ్వాస విడిచిన తన పార్థివ దేహం ఆసుపత్రికి అంకితం ● తాను పుండై మరొకరికి పండై అన్నట్లు డాక్టర్ తీరు
● తన జీవితం ప్రజలకే అంకితం అని స్పష్టం చేసిన డాక్టర్ బి ప్రతాప రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నిరుపేదలకు డాక్టర్ గా సేవలందించి అట్టడుగు వర్గాలకు రాజకీయాల్లో నిస్వార్థంగా సేవ చేసిన డాక్టర్ బి ప్రతాప రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఉమ్మడి మెదక్ జిల్లా దన్నారం గ్రామానికి చెందిన డాక్టర్ బి ప్రతాప్ రెడ్డి చిరు ప్రాయంలోనే సామాజిక స్పృఎహ గల విద్యార్థిగా ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. జూనియర్ నేషనల్స్ హాకీలో దేశాన్ని ప్రాతినిధ్యం వహించి, హాకీ విజార్డ్ కర్నల్ ధ్యాన్చంద్ చేత ఎంపికయ్యారు. అత్యుత్తమ ఆల్రౌండ్ క్రీడాకారుడిగా గుర్తింపు సాధించారు. క్రికెట్: జాతీయ స్థాయి ఆటగాళ్లతో పాటు ఆడారు, వెస్ట్ ఇండియా ఫాస్ట్ బౌలర్ గిల్క్రిస్ట్ శిక్షణ ఇచ్చారు. ఎన్సిసి నావల్ వింగ్ పెట్టి ఆఫీసర్ క్యాడెట్ గా సేవలు అందించారు. ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన హైదరాబాద్లోని అన్ని కళాశాలలలో ఉత్తమ ఆల్రౌండ్ క్రీడాకారుడిగా అవార్డు పొందారు. గాంధీ మెడికల్ కాలేజీలో జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు, తరువాత స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్గా సేవలందించారు. ఉస్మానియా యూనివర్సిటీ కాలేజీ స్టూడెంట్స్ యూనియన్ కన్వీనర్గా ఎన్నికయ్యారు. దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చేత ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్కు నామినేట్ అయ్యారు. డైరెక్టర్, హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ గా పని చేశారు. డాక్టర్ బుతిని అభ్యసించిన డాక్టర్ ప్రతాపరెడ్డి పీవుల్స్ హాస్పటల్ ను స్థాపించి నిరుపేదలకు తక్కువ ధరకు వైద్య సేవలు అందించారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించడంతో తెలుగుదేశం పార్టీలో చేరి రాష్ట్ర స్థాయి నాయకునిగా ఎదిగారు. ఒకవైపు డాక్టర్ వృఎత్తిని కొనసాగిస్తూనే రాజకీయాల్లో కొనసాగారు. ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు, సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్, ఇండియన్ నేషనల్ లేబర్ కౌన్సిల్, న్యూఢిల్లీ ఛైర్మన్ గా సేవలందించారు. ప్రధాని గ్లోబలైజేషన్ లిబరలైజేషన్ కమిటీ సభ్యునిగా పనిచేశారు. తెలుగు దేశం పార్టీ కార్యదర్శిగా, వైస్ ఛైర్మన్, పీవుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్, ట్రస్టీ, రాందేవ్ రావు హాస్పిటల్ సొసైటీ, శివానంద రిహాబిలిటేషన్ హోం సభ్యునిగా పనిచేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, తెలంగాణా రాష్ట్రం అధ్యక్షునిగా పనిచేశారు. మధ్యంతర ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేశారు. డాక్టర్ బి ప్రతాపరెడ్డికి ఎన్నికల్లో పరాజయం పాలైనప్పటికీ నిస్వార్థంగా రాజకీయాల్లో సేవలందిస్తూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారు. ఐదుపదుల ప్రస్థానం పార్టీ బాధ్యతలునా ఎన్నికల రాజకీయాల్లో ప్రవేశం ఆశ్చర్యకరమైన విజయంతో ప్రారంభమైంది, ఇది అనేక అంచనాలను మించినది. రాజకీయ పరంగా కొత్తవాడినైనప్పటికీ, నేను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మాత్రమే ఓడి రెండో స్థానం సాధించగలిగాను. నేను పోటీ చేసిన అభ్యర్థి ఒక మాజీ ముఖ్యమంత్రిని భార్య కావడంతో ఆమెకు గల సానుభూతి తరంగం ప్రబలమైన వనరుల కారణంగా పోటీ క్లిష్టంగా మారింది. అయినప్పటికీ, నేను సాధించిన ఫలితం గౌరవప్రదంగా మారింది. రాజకీయ ఎదుగుదల జాతీయ స్థాయి సంబంధాలు నాకు అప్పగించిన కొత్త పాత్రలలో నేను ముందుకు సాగుతున్నకొద్దీప్రధానమంత్రి ఎన్టీఆర్ పార్టీ కార్యదర్శి నారా చంద్రబాబు నాయుడికి నమ్మదగిన సలహాదారుగా మారాను. తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవిని అధిరోహించగా,నేతృఎత్వంలోని ఈ అత్యున్నత స్థాయి వ్యక్తులతో నా సన్నిహిత సంబంధాలు నా రాజకీయ పరిధిని మరింత విస్తరించాయి.ఈ జీవిత దశపై తిరిగి పరిశీలిస్తే, వైద్య రంగం నుండి రాజకీయ రంగానికి నా మార్పు, ఒక వృఎత్తిని మార్చడం కంటే, నా సేవల పరిధిని విస్తరించడం అని నాకు స్పష్టమవుతుంది. వైద్యుడిగా నేర్చుకున్న అనుభవాలు, కృఎషి, సమస్యల పరిష్కారం, ఒత్తిడిలో పనిచేసే నైపుణ్యం రాజకీయాల్లో నాకు అమూల్యంగా సహాయపడ్డాయి. అదే సమయంలో, వైద్య నేపథ్యం ఆరోగ్య, పట్టణాభివృఎద్ధి వంటి రంగాల్లో విధానాల రూపొందింపులో అన్వేషణాత్మక దృఎక్పథాన్ని తీసుకువచ్చింది. హాస్పిటల్ వార్డ్ నుండి రాజకీయ రంగానికి నా ప్రయాణం త్వరిత అభ్యాసం, పెరుగుతున్న బాధ్యతలు, రాజకీయ స్పెక్ట్రంలో విస్తృఎత సంబంధాలను కలిగించింది. ఇది ప్రజాసేవపై నా నమ్మకాన్ని మరింత బలపరిచింది. పరిపాలనలో వివిధ అనుభవాలను తీసుకురావాల్సిన అవసరం పై నమ్మకాన్ని దృఎవీకరించింది.ఈ కొత్త రాజకీయ పరిపాలనా ప్రపంచంలోకి ప్రవేశించినప్పుడు నన్ను మార్గనిర్దేశం చేసిన ప్రాథమిక విలువలపైనే నేను నిలిచిపోయాను సేవాపట్ల నిబద్ధత, సామాజిక న్యాయంపై విశ్వాసం, జ్ఞానం కృఎషి ద్వారా సానుకూల మార్పును తీసుకురావచ్చనే నమ్మకం. జాతీయ స్థాయి నాయకులతో అనుబంధం నా బాధ్యతలు కేవలం రాష్ట్ర సరిహద్దులకే పరిమితం కాకుండా,
ఇతర రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులతో కూడిన అంతర రాష్ట్ర బాధ్యతలు నాకు అప్పగించబడ్డాయి. ఈ పాత్ర నాకు భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో జాతీయ రాజకీయాలు పాలన సవాళ్లపై విస్తృఎత దృఎష్టిని అందించింది. నా రాజకీయ ప్రయాణంలో అత్యంత ప్రాముఖ్యమైన అంశం జాతీయ నాయకులతో ప్రత్యక్షంగా పరస్పర క్రియలలో పాల్గొనడం. ప్రధాన మంత్రులతో భారత రాష్ట్రపతితో జరిగిన చర్చలు కేవలం అనౌపచారికతకు మాత్రమే పరిమితం కాక, సారవంతమైన మేధో మార్పిడికి దోహదపడినవి.ఈ చర్చలు నాకు జాతీయ సమస్యలపై నా అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఇచ్చాయి. ప్రముఖ జాతీయ నాయకుల మధ్య ప్రత్యేకంగా హృఎదయపూర్వక సంబంధం ఏర్పడింది. ప్రధాన మంత్రులుగా పనిచేసిన పి. వి. నరసింహారావు, విపి సింగ్ లతో తనతో జరిగిన సంభాషణలు చిరస్మరణీయమైనవిగా మిగిలిపోయాయి. భారత మాజీ రాష్ట్రపతి డా. ఏ. పి. జె. అబ్దుల్ కలాంతో జరిగిన సంభాషణలు ఆలోచనాత్మకంగా ఉండటమే కాక, పాలనలో జ్ఞానం యొక్క శక్తిపై నా నమ్మకాన్ని మరింత బలపరిచాయని ఆయన బతికున్న రోజుల్లో ఆనందపడిన సంఘటనలు ఉన్నాయి. అనే విషయాలను తాను రాసుకున్న వ్యక్తిగత వుస్తకంలో పొందుపరచుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డాక్టర్ ప్రతాపరెడ్డి బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. తను మరణిస్తే తన పార్టీవ దేహాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ఇవ్వాలని తన అనియులకు సూచించడంతో డాక్టర్ ప్రతాపరెడ్డి పార్థివ దేహాన్ని గాంధీ ఆసుపత్రికి అందజేశారు. మరణించిన తర్వాత కూడా తన అవయవాలను వైద్య విద్యార్థుల నిమిత్తం అందజేయడం డాక్టర్ బి ప్రతాప రెడ్డి మరణంలో సైతం ఆదర్శాన్ని చాటారు.

**నివాళులర్పించిన ప్రముఖులు :** సమాజానికి విశేష సేవలు అందించిన డాక్టర్ బి ప్రతాప రెడ్డి మరణించడంతో రాందేవ్ ఆస్పత్రి డైరెక్టర్ కమలాకర్ రావు, సీఈవో డాక్టర్ యోబు, సుప్రీంకోర్టు న్యాయవాది సుభాష్ రెడ్డి, బసవతారకం ఆసుపత్రి డాక్టర్ సుబ్బారావు, కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృఎష్ణారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్పనపల్లి ప్రకాష్ రావు లతోపాటు సంఘ సేవకులు డాక్టర్లు నివాళులర్పించారు.

**సమాజానికి సందేశం:**
సత్య నిష్ఠతో కూడిన మానవతావాదం మన దృష్టి లక్ష్యం కావాలి. మనం నిర్భయంగా కష్టపడుతూ, ప్రకృతి శాస్త్ర సూత్రాలను అనుసరించాలి.



## దివ్యాంగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలోని దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటి వరకు ఒక దివ్యాంగులు మరో సాధారణ వ్యక్తిని వివాహం చేసుకుంటే ప్రభుత్వం ప్రోత్సాహకం అందించేంది. కానీ తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ఇద్దరు దివ్యంగులు వివాహం చేసుకుంటే ప్రోత్సాహం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో వారికి సైతం రూ. లక్ష ఆర్థిక సహాయం వర్తింప చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే గతంలో ఒకరు దివ్యాంగులు.. మరొకరు సాధారణ వ్యక్తిని వివాహం చేసుకుంటేనే రూ. లక్ష ఆర్థిక సాయం ప్రభుత్వం నుంచి అందేంది. అయితే ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే.. ఈ ఆర్థిక సాయం వర్తించేది కాదు. ఈ విషయం మహిళా శిశు, వయవృఎద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క దృఎష్టికి ఇటీవల వెళ్లింది. దీంతో ఆమె వెంటనే స్పందించారు.

సూర్య
విజయవాడ
బుధవారం
21 మే 2025



suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## ఆగస్టు 14న 'వార్ 2' టీజర్



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ బర్త్ డే (మే 20) సందర్భంగా 'వార్ 2' టీజర్‌ను రిలీజ్ చేశారు. ఎన్టీఆర్ బర్త్ డేకి మరిచిపోలేని గిఫ్ట్ ఇస్తానని హృతిక్ రోషన్ కొన్ని రోజుల క్రితం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక దానికి తగ్గట్టే కాసేపటి క్రితం 'వార్ 2' టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్‌లోని డైలాగ్స్, విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లను చూసి సినిమా ప్రేమికులంతా ఆశ్చర్యపోతోన్నారు. 'నా కళ్లు నిన్ను ఎప్పటి నుంచో వెంటాడుతున్నాయి కబీర్.. ఇండియాలో బెస్ట్ సోల్జర్, రా లో బెస్ట్ ఏజెంట్.. నువ్వే.. కానీ ఇప్పుడు కాదు.. నీకు నా గురించి తెలీదు.. ఇప్పుడు తెలుసుకుంటావ్.. గెట్ రెడీ ఫర్ వార్' అంటూ ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్స్ టీజర్‌కు హైలెట్‌గా నిలిచాయి. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ అదిరిపోయే స్క్రీన్ ప్రజెన్స్‌తో పాటుగా ఈ ఇద్దరూ కలిసి చేసే పోరాటలు సినిమాను చూసే ప్రేక్షకులకు అడ్రినల్ రష్‌ను కలిగించేలా ఉన్నాయి. ఈ ఇద్దరూ ఢీ అంటే ఢీ అనేలా పోరాట సన్నివేశాల్ని చేశారని టీజర్ చూస్తేనే అర్థం అవుతోంది. చేజింగ్ సీన్లు, భారీ యాక్షన్ స్టం ట్స్‌ను ఈ వార్ 2లో ఇండియన్ ఆడియెన్స్ చూడబోతోన్నారు. ఇక హృతిక్ రోషన్ సరసన కియారా అద్వానీ నటించారని ఈ టీజర్ చూస్తేనే అర్థం అవుతోంది. ఇక ఆమె అందాలు, బికినీలో కనిపించిన తీరుకు ఆడి యెన్స్ అవాక్కవ్వడం ఖాయమనిపిస్తోంది. వార్ 2లో ఎన్టీఆర్ న్యూ లుక్, స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్‌లు మాత్రం అభిమానులకు ట్రీట్ ఇచ్చేలా ఉన్నాయి.

## 'కరాటే కిడ్: లెజెండ్స్' హిందీ ట్రైలర్



బాలీవుడ్ మెగాస్టార్ అజయ్ దేవ్‌గన్ తన కొడుకు యుగ్ దేవ్‌గన్‌తో కలిసి ముంబైలో గ్రాండ్ ఈవెంట్‌లో సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా నిర్మించిన 'కరాటే కిడ్: లెజెండ్స్' హిందీ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇది తొలిసారి తండ్రీ-కొడుకులు కలిసి ఓ అంతర్జాతీయ ప్రాజెక్ట్‌లో పని చేయడం కావడం స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గన్, జాకీ చాన్ పోషించిన మిస్టర్ హాన్ పాత్రకు హిందీలో తన గొంతునిచ్చారు. అదే సమయంలో యుగ్ దేవ్‌గన్ పాత్రకు డబ్బింగ్ చెప్పి, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా తన బాలీవుడ్ ప్రయాణాన్ని ప్రారంభించారు. తండ్రి-కొడుకుల మధ్య ఉన్న సహజమైన అనుబంధం ఈ కథలో మెంటర్-స్టూడెంట్ రిలేషన్‌షిప్‌ను మరింత హృద్యంగా మార్చనుంది. యుగ్‌లో కనిపించే కొత్త తరం ఎనర్జీ, గొంతులో ఉన్న పవర్ ఈ పాత్రకు కొత్త శక్తిని ఇస్తున్నాయి. 'కరాటే కిడ్: లెజెండ్స్' కథ న్యూయార్క్ నేపథ్యంలో సాగుతుంది. కుంగ్ ఫూ ప్రతిభావంతుడు ఫాంగ్ కొత్త పాఠశాలలో జీవితం ఎలా పోరాటంగా మారుతుందో, మిస్టర్ హాన్ మరియు డేనియల్ లారూసో (రాల్ఫ్ మాకియో) మార్గనిర్దేశంలో అతను ఎలా ఎదుగుతాడో ఈ కథ చెబుతుంది.

## కేన్స్ 2025లో 'ఎం4ఎం' స్క్రీనింగ్, రెడ్ కార్పెట్‌పై దక్కిన గౌరవం



ప్రపంచ ప్రీమియర్‌తో చరిత్ర సృష్టించిన M4M'
తెలుగు సినిమాకు కేన్స్‌లో దక్కిన అరుదైన ఘనత
మోహన్ వడ్లపట్ల, జో శర్మ రెడ్ కార్పెట్‌పై మెరిశారు
అభినందనలు తెలిపిన సినీ దిగ్గజాలు

2025 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఓ తెలుగు సినిమా మన ఘనతను ప్రపంచానికి చాటిచెప్పింది. మోహన్ వడ్లపట్ల, జో శర్మ మూవీ 'ఎం4ఎం'. కేన్స్‌లోని ప్రెస్టీజియస్ PALAIS-C థియేటర్‌లో 'ఎం4ఎం' మూవీ రెడ్ కార్పెట్ స్క్రీనింగ్ జరిగింది. ఈ వేడుకకు అంతర్జాతీయ ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. తెలుగు చిత్రసీమ తరపున దర్శకుడు మోహన్ వడ్లపట్లతో పాటు అమెరికాకు చెందిన నటి జో శర్మ గౌరవంగా రెడ్ కార్పెట్‌పై మెరిశారు. ప్రదర్శన అనంతరం ప్రేక్షకులు హర్షధ్వానాలు చేయడంతో పాటు, విమర్శకులు, సినీ అభిమానుల నుంచి ప్రశంసలు లభించాయి. ఇది తెలుగు సినిమాకు కేన్స్‌లో దక్కిన అరుదైన ఘనత. ఇటీవల అంతర్జాతీయంగా మంచి గుర్తింపు పొందుతున్న జో శర్మ, ఈ ఈవెంట్‌లో దుబాయ్, ఢిల్లీలోని ప్రముఖ డిజైనర్లు రూపొందించిన దుస్తులు ధరించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె ఫ్యాషన్ సెన్స్, నటనా ప్రతిభకు అక్కడి మీడియా ప్రశంసలు కురిపించింది.

## గ్రిప్పింగ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ 'రక్షక్' అనౌన్స్ మెంట్



రాకింగ్ స్టార్ మంచు మనోజ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన హీరోగా చేస్తున్న కొత్త సినిమాను అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. గ్రిప్పింగ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి 'రక్షక్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. శ్రీనిధి క్రియేషన్స్ బ్యానర్‌పై నూతన దర్శకుడు నవీన్ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. టైటిల్ పోస్టర్ చాలా ఇన్నోవేటివ్‌గా, ఇంటెన్స్‌గా ఉంది. మంచు మనోజ్ పవర్ ఫుల్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై చాలా ఆసక్తిని కలిగించారు. పోస్టర్‌పై కనిపించే "%ఒష్ట్రవ ష్ట్రఅఎవఅ్ తీఛ్ష్ట్ర అం అవజవతీ ష్ట్రఅఎ-ఎవఅ టశీతీవజవతీ% (దాచిన నిజం శాశ్వతంగా దాగి ఉండదు)" అనే ట్యాగ్‌లైన్ కథలోని మిస్టరీని సూచిస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్‌లో చాలా బిజీగా వున్న మంచు మనోజ్ ప్రస్తుతం భైరవం, మిరాయ్ సినిమాల్లో పవర్‌ఫుల్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఇప్పుడు 'రక్షక్' చిత్రంతో మళ్లీ హీరోగా అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో ఆయన ఇంటెన్స్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ థ్రిల్లింగ్ క్రైమ్ డ్రామా ప్రేక్షకులకు ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్స్ తెలియజేస్తారు.

## మనలోని పౌరుషం వీరత్వం ఎన్నటికీ చల్లబడిపోకూడదు



మనలోని పౌరుషం వీరత్వం ఎన్నటికీ చల్లబడిపోకూడదు అని ప్రతి ఒక్కరినీ తట్టిలేపే- 'సలసల మరిగే నీలోని రక్తమే...' అని పాటకు సంగీత, సాహిత్యాలతో ప్రాణం పోశారు శ్రీ కీరవాణి. 'హరిహర వీరమల్లు'లో ఈ గీతం వినిపిస్తుంది. నేటి పరిస్థితులలో మనందరిలో వీరత్వం చేవజారి పోకూడదని చర్నాకోలతో చెప్పినట్లు అనిపించింది. ఈ పాటను 21వ తేదీన అందరికీ విన్పించబోతున్నారు. 'హరిహర వీరమల్లు' చిత్రానికి కీరవాణి అందించిన సంగీతం, నేపథ్య సంగీతం ఆ చిత్ర కథలోని భావోద్వేగాలను శిఖర స్థాయికి తీసుకువెళ్తాయి. ఈ సినిమా కోసం ఎంత తపన చెంది స్వరాలు అందించారో స్వయంగా చూశాను. 'వీరమల్లు'కి ప్రాణం పోశారు అంటే అతిశయోక్తి కాదు. 'మొదటిసారి మీతో చేస్తున్నాను అంటే... అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. అందుకు తగ్గట్టు ఉండాలి కదా' అనడం కీరవాణిలో అంకిత భావాన్ని తెలియచేస్తోంది. ఆస్కార్ గ్రహీత కీరవాణిని కలిసి సాగించిన సంభాషణ ఎంతో సంతోషాన్ని కలిగించింది. సంగీత దర్శకులు చక్రవర్తి దగ్గర శిష్యరికం నుంచి సరస్వతి పుత్రులైన శ్రీ వేటూరి సుందర రామమూర్తి, శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి వరకూ తనకున్న అనుబంధాన్ని, సంగీత సాహిత్యాల గురించి చెబుతుంటే సమయం తెలియలేదు. కీరవాణి దగ్గర ఉన్న వయొలిన్లు చూసి వాటి గురించి మాట్లాడుకొంటున్నప్పుడు నేను వయొలిన్ నేర్చుకోవడం, జంట స్వరాల వరకూ నేర్చుకొని వదిలేయడం గుర్తు చేసుకున్నాను. చిదంబరనాథన్ ఇచ్చిన వయొలిన్ ను ఎంత భద్రంగా దాచుకున్నారో చూపించారు కీరవాణి.

## '23'కి రావాల్సిన ఆదరణ కంటే ఎక్కువ వచ్చింది - డైరెక్టర్ రాజ్ ఆర్

మల్లేశం, 8 ఎ.ఎమ్. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ లేటెస్ట్ మూవీ "23" తో మరో విజయాన్ని అందుకున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని



స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేసింది. మే 16న గ్రాండ్‌గా రిలీజైన ఈ సినిమా ప్రేక్షకులు విమర్శకుల ప్రసంశలు అందుకొని ఘన విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. డైరెక్టర్ రాజ్ ఆర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 23సినిమాకి రావలసిన సపోర్ట్, ఆదరణ కంటే ఎక్కువ వచ్చింది. ఒక మూవీ సక్సెస్ కి చాలా పారామీటర్స్ ఉంటాయి. ఈ సినిమా ఛాలెంజింగ్ అని తెలుసు. ఇలాంటి సినిమాతో స్ఫూర్తి పొంది ఇలాంటి కథలు మరొకరు తీస్తారనే ఒక ఉద్దేశంతో తీసిన సినిమా ఇది. అందుకే ఇలాంటి ప్రయోగం చేశాం. సినిమాకి ఆడియన్స్ నుంచి యాక్సెప్టెన్సీ వచ్చింది. అదే మా సక్సెస్. ఒక డైరెక్టర్‌గా నాకు అందరికంటే ఫేవరెట్ క్యారెక్టర్ తేజ చేసింది. మొత్తం తన భుజాల మీద మోసాడు. నేను తనని నమ్మాను. ఆ నమ్మకం నిలబెట్టాడు. అందరూ నటీనటులు చాలా అద్భుతంగా చేశారు. సినిమాకి సపోర్ట్ చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు' అన్నారు. తన్మయి మాట్లాడుతూ.. మీ అందరి సపోర్ట్‌కి థాంక్యూ. తొలి సినిమాకే ఇలాంటి ఒక క్యారెక్టర్ దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను. సినిమా అందరికీ నచ్చింది. చూసిన ప్రతి ఒక్కరు సినిమాని ప్రశంసిస్తున్నారు. మంచి రివ్యూస్ వచ్చాయి. ఈ సినిమాకి విజయాన్ని ఇచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ చాలా మంది అందరూ చూడాలని కోరుకుంటున్నాను. ఇంత మంచి క్యారెక్టర్ ఇచ్చిన మా డైరెక్టర్ రాజ్‌కి థాంక్యూ' అన్నారు.

## మళ్ళీ తెరమీద మాయాబజార్

**తెలుగు సినిమా రంగంలో నాటికీ నేటికీ ఏనాటికి ఓ క్లాసిక్.**
**"మాయాబజార్" సినిమా విడుదలై నేటికీ 68 సంవత్సరాలు.**

ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్.వి.రంగారావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, ముక్కామల, మిక్కిలినేని, అల్లు రామలింగయ్య, ఆర్. నాగేశ్వరరావు, సూర్యకాంతం, రమణా రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన గొప్ప పౌరాణిక చిత్రం. విజయా ప్రొడక్షన్స్ పతాకంపై నాగిరెడ్డి, చక్రపాణి 'మాయాబజార్' చిత్రాన్ని చిరస్మరణీయంగా రూపొందించారు. దర్శకుడు కె.వి.రెడ్డి "మాయాబజార్"



చిత్రాన్ని అపూర్వంగా, అనూహ్యంగా, అనితర సాధ్యంగా తెలుగు తెరపై ఓ సెల్యులాయిడ్ కావ్యంగా మలిచారు. "మాయాబజార్" చిత్రాన్ని ఈనెల 28న మహానటుడు ఎన్. టి. రామారావు 102వ జయంతి సందర్భంగా బలుసు రామారావు విడుదల చేస్తున్నారు. "మాయాబజార్" సినిమాకు పింగళి నాగేంద్ర రావు అద్భుతమైన మాటలను అందించారు. ఛాయాగ్రాహకుడు మార్కస్ బార్ట్ లే ఈ సినిమాను నవరస భరితంగా తెరమీద చూపించారు. ఘంటసాల సంగీత దర్శకత్వంలో ఈ చిత్రాల్లోని పాట్లను ఈ తరం ప్రేక్షకులను కూడా ఆకట్టుకుంటున్నాయి. శ్రీకృష్ణుడుగా ఎన్. టి. రామారావు, ఘటోత్కచుడుగా ఎస్. వి. రంగారావు, శశి రేఖగా సావిత్రి, అభిమన్యుడిగా అక్కినేని నాగేశ్వర రావు ఆయా పాత్రలను సజీవంగా మన ముందు నిలబెట్టారు. 27 మార్చి 1957లో ఆంధ్ర దేశంలో విడుదలై సంచలన విజయం సాధించింది. ఈ సినిమాను కలర్ లో మళ్ళీ తెలుగు ప్రేక్షకుల కోసం రామారావు బలుసు ఈనెల 28న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

## ఫ్లైట్‌లో నయన్



సిల్వర్ స్క్రీన్ పై నయనతార స్టార్ హీరోయినే కావొచ్చు, లేడీ సూపర్ స్టారే కావొచ్చు. కానీ రియల్ లైఫ్ లో మాత్రం నయన్ ఇద్దరు పిల్లలకు తల్లి. రీల్ లైఫ్ లోనూ, రియల్ లైఫ్ లోనూ ఎంతో సింపుల్‌గా ఉండే నయనతార రీసెంట్‌గా తన ఫ్యామిలీతో వెకేషన్‌కు వెళ్లింది. ఈ సందర్భంగా నయన్ భర్త విఘ్నేష్ శివన్ షేర్ చేసిన ఓ వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ వీడియోలో నయనతార తన ఇద్దరు కవలతో ఎం జాయ్ చేస్తూ, వారిని ఎంటర్టైన్ చేయడానికి విమానం కిటికీలోంచి బయటకు చూపిస్తూ మల్టీ టాస్కింగ్ చేస్తూ చాలా సాధారణ తల్లిగా కనిపించింది. కేవలం ఆ సీన్ మాత్రమే కాదు, ఆ వీడియోలో నయన్ చాలా నేచురల్ గా ఉండటం అందరినీ ఆకర్షించింది. అందులో నయనతార ఎలాంటి గ్లామర్ లుక్ లో లేకుండా పిల్లలను ఆడిస్తూ అలసిపోయినట్టు అనిపిస్తోంది. 40 వేల అడుగుల ఎత్తులో ఇంటి నుంచి తెచ్చిన బిర్యానీ, నాటు కోడి.. లైఫ్ ను మరింత ఎంజాయ్ చేసినట్టు చేస్తుందని, ఇది తమ వెకేషన్ టైమ్ అని ఈ వీడియోను నయనతార కూడా పోస్ట్ చేసింది. అంతే కాదు, ఈ వీడియో ద్వారా నయన్.. ప్రయాణ ఒత్తిడి, తల్లిదండ్రుల ఎఫర్ట్, ఫ్యామిలీ లైఫ్‌ను ఎలా బ్యాలెన్స్ చేసుకోవాలనేది కూడా తెలియచేసింది. మామూలుగా కూడా నయన్, విఘ్నేష్ వెకేషన్స్‌కు వెళ్లి అక్కడి నుంచి ఫోటోలను షేర్ చేస్తూ ఉన్నప్పటికీ ఈసారి షేర్ చేసిన ఈ ఫ్లైట్ వీడియో కాస్త ప్రత్యేకంగా మారింది.

## జూన్ 13న 'రానా నాయుడు 2' స్ట్రీమింగ్



విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి నటించిన క్రేజీ వెబ్ సిరీస్ 'రానా నాయుడు'. మొదటి సీజన్‌కు వచ్చిన అద్భుతమైన స్పందనతో రెండో సీజన్‌ను అంతకు మించి అనేలా రూపొందించారు. ఇక ఈ రెండో సీజన్‌కు ముహూర్తం ఫిక్స్ చేశారు. 2023లో నెట్‌ఫ్లిక్స్ ఇండియా యొక్క బ్రేక్‌అవుట్ హిట్‌లలో ఒకటిగా మారిన ఈ సిరీస్ ప్రస్తుతం రెండో సీజన్‌తో ఆడియెన్స్ ముందుకు రానుంది. సుందర్ ఆరోన్, లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించిన ఈ సిరీస్‌ను కరణ్ అన్షుమాన్ క్రియేట్ చేశారు. కరణ్ అన్షుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ, అభయ్ చోప్రా దర్శకత్వం వహించారు. 'రానా నాయుడు సీజన్ 2' జూన్ 13 నుంచి స్ట్రీమింగ్ కానుంది. రానా దగ్గుబాటి, వెంకటేష్ దగ్గుబాటి, అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి ఖర్బందా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినో మోరియా వంటి అద్భుతమైన తారాగణంతో ఈ 'రానా నాయుడు' సీజన్ 2 రాబోతోంది. జూన్ 13న 'రానా నాయుడు 2'ని కేవలం నెట్‌ఫ్లిక్స్‌లో మాత్రమే చూడండి.


## మిరాయ్ ముంబయి గుహల్లో కొత్త షెడ్యూల్ ప్రారంభం

సూపర్ హీరో తేజ సజ్జా తన పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ 'హనుమాన్' తరవాత ఇప్పుడు మరొక ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'మిరాయ్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించగా, టీజీ విశ్వప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై భారీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో తేజ సజ్జా సూపర్ యోధగా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగాఈ చిత్రానికి సంబంధించిన కొత్త షెడ్యూల్‌ముంబయిలోని చారిత్రక గుహల్లో ప్రారంభమైంది. తేజ సజ్జాతో పాటు కొన్ని ప్రధాన పాత్రల నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొంటు న్నారు. సినిమాకు సంబంధించిన పనులు షెడ్యూల్ ప్రకారమే జరుగుతున్నాయి, ఆగస్టులో రిలీజ్ సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డి, 3డి ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. తేజ సజ్జా ఈ చిత్రంలో సూపర్ యోధ పాత్ర కోసం మరో సారి కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన తేజ సజ్జా, మనోజ్ మంచు ఫస్ట్ లుక్ పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంతో పాటు సినిమాటోగ్రఫీ, స్క్రీన్‌ప్లేను కూడా అందించగా, మణిబాబు కరణం డైలాగ్స్ రాశారు.



## 'లాయర్' టైటిల్ పోస్టర్

విజయ్ ఆంటోని కెరీర్ ప్రారంభం నుంచీ కూడా కొత్త కథల్ని, డిఫరెంట్ కంటెంట్‌లతో ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా, సంగీత దర్శకుడిగా, పాటల రచయితగా, ఎడిటర్‌గా ఇలా అన్ని క్రాఫ్ట్‌ల మీద పట్టు ఉన్న బహుముఖ ప్రజ్ఞాశాలి విజయ్ ఆంటోనీ. ప్రస్తుతం ఆయన తన కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. విజయ్ ఆంటోని కెరీర్‌లో 26వ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రకటన చేశారు. 'లాయర్' అంటూ విజయ్ ఆంటోని ఆడియెన్స్ ముందుకు రానున్నారు. జెంటిల్ ఉమెన్ ఫేమ్ రైటర్ జాషువా సేతురామన్ 'లాయర్' మూవీని తెరకెక్కిస్తున్నారు. ఆయన కథ, విజన్, మేకింగ్ మీద విజయ్ ఆంటోని ఎంతో నమ్మకంగా ఉన్నారు. 'లాయర్' చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ నిర్మిస్తున్న ఈ చిత్రం గ్రిప్పింగ్ కోర్ట్ డ్రామాగా రాబోతోంది. ఫాతిమా విజయ్ ఆంటోని కంపెనీ, విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని సమర్పణలో విజయ్ ఆంటోని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు ఆల్రెడీ ప్రారంభం అయ్యాయి.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044